
తెలుగు దినపత్రిక
RNI APTEL/1999/00110
# కబురు
KABURU TELUGU DAILY
సంపుటి : 23 సంచిక : 15 | శనివారం డిసెంబర్ 28 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5

## జావ్లెలిన్‌కు ఆర్థిక నేరగాడు భారీ కానుక

8 లో..

## ఇదండీ..కబురు..



మన సిన్మాల్లో హీరో కారణం లేకుండా క్రియేటివ్ మర్డర్లు చేస్తుంటాడు.. జాతీయ అవార్డు గ్యారంటీ..!



# మన్మోహన్‌కు రేవంత్ నివాళి

## పార్థివదేహం వద్ద మంత్రులతో కలసి శ్రద్ధాంజలి

కబురు,న్యూఢిల్లీ,డిసెంబర్ 27

మాజీ ప్రధాని, ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. సీఎంతోపాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, తెలంగాణ ఎంపీలు ఢిల్లీలోని మోతీలాల్ నెహ్రూ మార్గ్ వద్ద ఉన్న మన్మోహన్ సింగ్ నివాసానికి చేరుకున్నారు. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారతదేశ ప్రజలకు తీర్చలేనటువంటి లోటన్నారు. 1991లో పీవీ నరసింహారావు ప్రధాని మంత్రిగా ఉన్నప్పుడు మొట్ట మొదటిసారిగా మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక శాఖ మంత్రి నియమించారని గుర్తు చేశారు. 15 టన్నుల బంగారాన్ని కుదవపెట్టి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చారన్నారు. భారతదేశ ఆర్థిక పరిస్థితి కుదేలైన సమయంలో ప్రధానిగా పీవీ నరసింహారావు, ఆర్థిక శాఖ మంత్రిగా మన్మోహన్ సింగ్ వచ్చారని వెల్లడించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి గల ముఖ్య కారకుడు మన్మోహన్ సింగ్ అని మల్లు రవి కొనియాడారు. ఆ ఐదు సంవత్సరాలు ఆర్థిక ఇబ్బందులను బయటపడి ప్రగతి పథంలో ముందుకు వెళ్ళిందన్నారు. మన్మోహన్ సింగ్ అంటేనే సంస్కరణలకు పెట్టింది పేరని.. దేశం ఒక మహా నేతను కోల్పోయిందన్నారు. మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన సంస్కరణల అడుగుజాడల్లోనే తదుపరి వచ్చిన ప్రధాన మంత్రులు నడుచుకున్నారని స్పష్టం చేశారు. ఆయనను గొప్ప ప్రధానిగా గుర్తించి సేవలను అందరూ తలచుకుంటున్నారన్నారు.

## తెలంగాణకు మన్మోహన్‌తో ప్రత్యేక అనుబంధం



హైదరాబాద్: మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు భారత రాష్ట్ర సమితి (భారాస) నేతలు హాజరు కానున్నారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, పార్టీ ఎంపీలు, ప్రతినిధులు నివాళులర్పించనున్నారు.

2 లో

# మన్మోహన్ మృతికి కాంగ్రెస్ సంతాపం

## వారంపాటు రాజకీయకార్యకలాపలకు దూరం

## పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వెల్లడి



కబురు,హైదరాబాద్ డిసెంబర్ 27

మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతితో వారం రోజుల పాటు సంతాప దినాలుగా కాంగ్రెస్ ప్రకటించింది. ఇప్పటికే రాష్ట్రంలో ప్రభుత్వం కార్యాలయాలకు, విద్యాసంస్థలకు శుక్రవారం సెలవును ప్రకటించారు. నేటి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలతో పాటు జనవరి 3వ తేదీ వరకు అన్ని రాజకీయ కార్యక్రమాలు రద్దు చేస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతికి ఆయన సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ సద్గుణం, నిష్కళంకమైన చిత్తశుద్ధి ఉన్న వ్యక్తి అని అన్నారు. నవ భారతదేశానికి నిజమైన వాస్తుశిల్పిలలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఒకరని అన్నారు. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం వార్త తనను తీవ్ర దిగ్భ్రాం÷-రతికి గురిచేసినట్లు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గ్టటెక్కించిన మహా ఆర్థిక మేధావిగా ఆయన్ను కొనియాడారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికీ మరిచిపోదన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్ధవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలన్నారు.

# ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసు

## - 31 వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు
## - హైకోర్టులో విచారణ..31కి వాయిదా



కబురు,హైదరాబాద్ డిసెంబర్ 27

ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కేటీఆర్‌ను ఈనెల 31 వరకు అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. విచారణను డిసెంబర్ 31కి వాయిదా వేసింది. కాగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి ఇప్పటికే హైకోర్టు డిసెంబర్ 30 వరకు కేటీఆర్‌కు నాట్ టు అరెస్ట్ ఇచ్చిన విషయం తెలిసిందే. కేటీఆర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, అరెస్ట్ చేయవద్దని గత విచారణలో హైకోర్టు ఆదేశించింది. శుక్రవారం ఫార్ములా ఈరేస్ కేసు హైకోర్టులో విచారణకు రాగా.. ఏసీబీ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. అలాగే ఏసీబీ మరో పిటిషన్ కూడా దాఖలు చేసింది. కేటీఆర్ నాట్ టు అరెస్ట్ ఆదేశాలను ఎత్తివేయాలని పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌కు సంబంధించి కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 31 వరకు వాయిదా వేసింది. ఇప్పటి వరకు 30 వరకు ఉన్న నాట్ టు అరెస్ట్‌ను.. మరొక్క రోజుకు హైకోర్టు ధర్మాసనం పొడిగించింది. ఈనెల 31న నాట్ టు అరెస్ట్ పిటిషన్‌పైన అలాగే ఫార్ములా ఈ రేసింగ్‌కు సంబంధించి నమోదైన కౌంటర్‌పై కూడా హైకోర్టు పూర్తి స్థాయిలో విచారణ జరపనుంది.

మిగతాది 2లో

## అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా



కబురు,హైదరాబాద్ డిసెంబర్ 27

సినీ నటుడు అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేసేందుకు పోలీసులు సమయం కోరారు. దీంతో నాంపల్లి కోర్టు విచారణను సోమవారానికి (డిసెంబరు 30) వాయిదా వేసింది. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో పోలీసులు ఇటీవల ఆయన్ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో జైలు నుంచి విడుదలయ్యారు. మరోవైపు నాంపల్లి న్యాయస్థానం విధించిన 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ నేటితో ముగిసింది. దీంతో నేడు ఆయన వర్చువల్‌గా న్యాయస్థానం ఎదుట హాజరయ్యారు.మరోవైపు సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో విచారణనూ నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. దీనిపై తదుపరి విచారణను జనవరి 10వ తేదీన చేపట్టనున్నట్లు వెల్లడించింది. అల్లు అర్జున్ రిమాండ్‌పైనా విచారణ ఆ రోజే జరగనుంది.

# మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి



- ఇంటికి వెళ్లి నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము
- ప్రధాని మోడీ, అమిత్ షా తదితరుల శ్రద్దాంజలి
- కేబినేట్ భేటీలో ఘనంగా నివాళి
- వారంపాటు దేశంలో సంతాపదినాలు
- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు
- ప్రధాన కార్యాలయాలపై జాతీయజెండా అవనతం

కబురు,న్యూఢిల్లీ,డిసెంబర్ 27


భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తదితర ప్రముఖులు నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతిపై రాజకీయ, సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూయడంతో దేశ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయన పార్థివదేహానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరంద్రమోదీ నివాళులర్పించారు. శుక్రవారం ఉదయం మన్మోహన్ నివాసానికి వెళ్లిన వీరు.. ఆయన భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

2లో..

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

# సంపాదకీయం

## బెళగావి దోవ చూపుతుందా?



ఈ సందర్భంగా సీడబ్ల్యూసీ విస్తృత స్థాయి సమావేశాలు జరుగు తున్నాయి. సైద్ధాంతిక వైరుధ్యాలతో పరస్పరం కలహించుకునే పక్షాలు ఒక దరి చేరి కూటమిగా చెప్పుకున్నంత మాత్రాన అవి కలిసి కాపురం చేస్తాయన్న నమ్మకం ఎవరికీ ఉండదు. అందువల్లేఇండియా కూటమికి ప్రారంభంలోనే పగుళ్లొచ్చాయి. కూటమిలో ఉంటాను గానీ బెంగాల్ వరకూ ఎవరికీ ఒక్కటంటే ఒక్క సీటివ్వనని తొలుతే తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తెగేసి చెప్పారు. అనంతరకాలంలో ఆమె దూరం జరిగారు.ఢిల్లీ వరకూ ఆప్ సైతం ఇంచుమించు అదే వైఖరి తీసుకుంది. పార్లమెంటు ఎన్నికల్లో పొత్తుకు అంగీకరించినా ఈ ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరి పోరుకు వెళ్తామన్నది. ఆప్, కాంగ్రెస్ పార్టీలు రెండూ అభ్యర్థుల ఎంపికలో తలమునకలయ్యాయి. ఈలోగా ఆప్‌పై రాజకీయంగా పైచేయి సాధించటం కోసం కాంగ్రెస్ విరుచుకుపడుతోంది. తాము గెలిస్తే మహిళా సమ్మాన్ పేరుతో ఇప్పటికే ఇస్తున్న రూ. 1,000ని రూ. 2,100కు పెంచుతామని ఆప్ వాగ్దానం చేయడాన్ని కాంగ్రెస్ ప్రధానంగా తప్పుబడుతోంది.ఆప్ ఇస్తున్న సంక్షేమ హామీలు ప్రజలను మోసగించడమేనని, ఇది శిక్షార్హమైన నేరమని ఆ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌పై, ముఖ్యమంత్రి అతిశిపై కాంగ్రెస్ కేసులు పెట్టింది. ఆయన్ను జాతి వ్యతిరేకిగా అభివర్ణించింది. ఆప్ వైఫల్యాలపై శ్వేతపత్రం కూడా విడుదల చేసింది. ఇటీవల జరిగిన హరియాణా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, ఆప్ విడివిడిగా పోటీ చేసినా ఇంతగా వైషమ్యాలు లేవు.బెళగావి సమావేశాల్లో కాంగ్రెస్ కార్యాచరణ ప్రణాళిక ఖరారు చేయాలని పార్టీ భావిస్తోంది. అయితే దేనిపైనా తనకంటూ స్పష్టమైన వైఖరి లేకుండా గాలివాటుకు కొట్టుకుపోయే విధానాలను అవలంబించినంత కాలమూ ఇలాంటి కార్యాచరణలు ఎంతవరకూ సత్ఫలితాలిస్తాయన్నది సందే హమే. ఆర్నెల్లక్రితం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో పొత్తుపెట్టుకున్న ఆప్‌పై ఇప్పుడు జరగబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం హఠాత్తుగా స్వరం మార్చి విమర్శలు లంకించుకోవటం వెనకున్న అంత రార్థాన్ని జనం గ్రహించలేరని కాంగ్రెస్ భావిస్తున్నదా అన్న సందేహం వస్తుంది.ఢిల్లీని వరసగా మూడు దఫాలు పాలించిన కాంగ్రెస్ పార్టీ అక్కడ తనకెదురవుతున్న చేదు అనుభవాలకు కారణ మేమిటో లోతైన అధ్యయనం చేస్తే ఎంతో కొంత ఫలితం ఉంటుంది. దానికి బదులు బీజేపీ మాదిరే ఆప్‌పై విమర్శలు చేస్తే చాలన్నట్టు కాంగ్రెస్ పోకడ ఉంది. మూడు దశాబ్దాల క్రితం ఢిల్లీ కాంగ్రెస్ హెచ్‌కేఎల్ భగత్, జగదీష్ టైట్లర్ గ్రూపులుగా విడిపోయి అంతర్గత కలహాలతో సతమతమవుతున్న తరుణంలో దాదాపు బయటి వ్యక్తిగా ముద్రపడిన షీలా దీక్షిత్‌కు ఢిల్లీ పీసీసీ చీఫ్ పదవి అప్పగించారు. ఆ తర్వాతే అక్కడ కాంగ్రెస్ గట్టెక్కింది. ఇప్పుడు ఆ మాదిరి వ్యూహం ఉన్నట్టు కనబడదు.ఈసారి మౌలికస్థాయిలో పార్టీ పునర్నిర్మాణానికి నడుం బిగించామని, ఢిల్లీలో తమకు మంచిస్పందన ఉన్నదని కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారు. అదే నిజమైతే బస్తీలు ఎదుర్కొంటున్న సమస్యలపై, ముఖ్యంగా కాలుష్యంపై ఆ పార్టీ దృష్టి సారించాలి. పార్టీ అంతర్గత నిర్మాణం చక్క దిద్దుకోవాలి. కానీ జరుగుతున్నది వేరు. గత లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఈ పొరపాటే చేసింది. ఆ ఎన్నికల్లో ఆప్–కాంగ్రెస్ పొత్తు మెరుగైన ఫలితాలనిస్తుందని అందరూ భావించారు. కానీ అప్పటి పీసీసీ అధ్యక్షుడు అరవింద్ సింగ్ లవ్‌లీతోసహా కీలక నేతలు పార్టీ విజయావకాశాలను దెబ్బ తీశారన్నది విశ్లేషకుల అంచనా. అరవింద్ సింగ్ ఇప్పుడు బీజేపీలో చేరారు.పేరుకు ఇండియా కూటమికి నేతృత్వం వహిస్తున్నా భాగస్వామ్య పక్షాల నుంచి కాంగ్రెస్‌కు సూటిపోటి మాటలు తప్పడం లేదు. ఇప్పటికే సమాజ్‌వాదీ పార్టీ, ఆర్‌జేడీ, ఎన్సీపీ, నేషనల్ కాన్ఫరెన్స్ తదితర పక్షాలు కాంగ్రెస్ సామర్థ్యంపై సందేహం వ్యక్తం చేస్తున్నాయి. వీరితో ఆప్ సైతం గొంతు కలపటం కాంగ్రెస్ దయనీయ స్థితిని తెలియజేస్తున్నాయి. కార్యాచరణ మాట అటుంచి ముందు మిత్రులతో కలిసి ప్రయాణించలేని పరిస్థితులు ఎందుకేర్పడ్డాయో ఆత్మవిమర్శ చేసుకో వాల్సిన అవసరం కనబడుతోంది.ఒక విపక్షంగా ఎటూ సమస్యలు వచ్చిపడుతుంటాయి. కానీ తెచ్చిపెట్టుకుంటున్న సమస్యలు కోకొల్లలని ఆ పార్టీ గ్రహించలేకపోతున్నది. ఎంతసేపూ పార్టీ వైఫల్యాలకు స్థానికంగా ఉండే నేతలను వేలెత్తి చూపటం మినహా తమ వ్యవహార శైలి ఎలాఉంటున్నదన్న స్పృహ అగ్ర నాయకత్వానికి కరువైంది. స్థానికంగా పార్టీని బలోపేతం చేస్తున్న వారిని అనుమానదృక్కులతో చూడటం, చురుగ్గా పనిచేస్తున్నవారికి వ్యతిరేకంగా ముఠాలను ప్రోత్సహించటం, విశ్వాసపాత్రులనుకున్న నాయకులకే అంతా కట్టబెట్టడం ఇంకా తగ్గలేదు. హరియాణాలో ఓటమికి ఇలాంటి పోకడలు కూడా కారణం. ఇప్పుడు ఢిల్లీ పార్టీలో ఉన్న అంతర్గత లోటుపాట్లను సవరించి బలోపేతం చేయటంపై దృష్టి సారించక ఆప్‌పై ఆరోపణతో కాలక్షేపం చేయటం కాంగ్రెస్ బలహీనతను సూచిస్తుంది. బెళగావిలోనైనా ఆ పార్టీకి జ్ఞానోదయమవుతుందా?

# మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి

మొదటి పేజీ తరువాయి

అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్‌ను దేశం గుర్తుంచుకుంటుంది. ఆర్‌బీఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు. పీవీ హయాంలో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేశారు. దేశం, ప్రజల పట్ల ఆయన సేవాభావం స్మరించుకోదగినది. విలక్షణ పార్లమెంటేరియన్‌గా ఆయన సేవలు అందించారు. ఎన్నో కీలక పదవులు చేపట్టినా నిరాడంబర జీవితం గడిపారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చాలాసార్లు మాట్లాడా. ఆయన మృతి విచారకరం. నా తరపున, దేశ ప్రజల తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నా' అని మోదీ తెలిపారు. అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినేట్ అత్యవసరంగా సమావేశమై ఘనంగా నివాళి అర్పించింది. వారంపాటు సంతాపదినాలు ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. రాష్ట్రపతి భవన్ సహా అన్ని ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాన్ని సగానికి అవనతం చేశారు. అటు ఏఐసీసీ ప్రధాన కార్యాలయంపైనా జాతీయజెండాను సగానికి దించారు. కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఏడు రోజుల పాటు కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుంది.92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గత రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా సేవలందించారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం వెల్లడించింది. ఆయన మృతికి సంతాప సూచికంగా 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. శనివారం రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

# విద్యాశాఖ కీలక నిర్ణయం.. స్కూల్లో టీచర్ల ఫోటోలు.. నకిలీలకు ఇక చెక్..

కొంతమంది టీచర్ల నిర్వాకంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో కేటాయించిన టీచర్లు వారి ప్లేస్‌లో వాలంటీర్లను నియమించి ఎక్కువ కాలం స్కూల్ మోహం చూడటం లేదు. ఇది ప్రభుత్వ దృష్టికి రావడంతో ఉన్నతాధికారులు ఈ మేరకు అసలు టీచర్లు ఎవరనేది విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు గ్రామస్థులకు తెలిసేలా పాఠశాలల్లో టీచర్ల ఫోటోలు, వివరాలను ప్రదర్శించాలని ఆదేశాలను జారీ చేసింది. రాష్ట్రంలో దాదాపు లక్షకు పైగా ఉపాధ్యాయులు సర్కారు బడుల్లో పని చేస్తున్నారు. కొన్ని స్కూల్స్ లో టీచర్లు దూరం కావడం లేదా ఇతర పనులు చూసుకునేందుకు స్థానికంగా ఉండే వారిని వారి ప్లేస్‌లో నియమించి అసలు టీచర్లు దుమ్మా కొడుతున్నారు. అంటే సాఫ్ట్ వేర్ లో ప్రాక్సీ లాగా నకిలీ టీచర్లు పని చేస్తున్నారు. వీరికి అసలు టీచర్లు దాదాపు పది వేల రూపాయల వరకు చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. లాంగ్ లీవ్ పెట్టలేక ఇలా నకిలీలతో మ్యానేజ్ చేస్తూ మొత్తం జీతం కొట్టేస్తున్నారు కొంతమంది టీచర్లు..



ఎప్పుడో ఒకసారి వచ్చేవాళ్లను గుర్తించక అసలు ఉపాధ్యాయులు ఎవరో స్టూడెంట్స్‌కు తెలియకుండా పోతుంది. రాష్ట్రంలోని రిమోట్ ఏరియాలు అంటే మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పాఠశాలల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంది. దీంతో తాజా సర్క్యూలర్‌తో ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చని స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం భావిస్తోంది.ఇటీవల టీచర్ల బదిలీలు, ప్రమోషన్లు జరగడం, కొత్తగా నియామకాలు చేపట్టడంతో జిల్లా అధికారులకు ఆయా గ్రామాల్లో ఎవరు పని చేస్తున్నారో కాస్త కన్ఫ్యూజన్ నెలకొంది. పర్యవేక్షణకు వెళ్లిన అసలు ఎవరు, నకిలీ ఎవరు అనేది పట్టుకునే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో ఫోటో, వివరాలు ప్రదర్శనతో అందరికీ ఒక క్లారిటీ వస్తుందని భావిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు. కేజీబీవీలలో ఈ ఫోటోల ప్రదర్శన జరుగుతోంది. స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు ఇతర టీచర్ల ఫోటోలు సేకరించి నోటీస్ బోర్డులో ప్రదర్శించేలా చర్యలు తీసుకుంటున్నారు. కొంతమంది టీచర్ల పాస్ పోటోలు సైతం అంటిస్తున్నారు. మొత్తంగా తమ వ్యక్తిగత పనులు లేదా ఇతర పనుల్లో బిజీ ఉండే టీచర్లకు బాధ్యతను గుర్తు చేసే అవసరం రావడం శోచనీయం. వారి ప్లేస్‌లో వచ్చే నకిలీ టీచర్లకు ఇలా అయినా చెక్ పడుతుందేమో వేచి చూడాలి.

# ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసు

మొదటి పేజీ తరువాయి

ఇప్పటి వరకు ఫార్ములా ఈరేస్ వ్యవహారానికి సంబంధించి సుదీర్ఘంగా వాదనలు వినిపించిన తర్వాత కేటీఆర్‌కు హైకోర్టు స్వల్ప ఊరటనిచ్చింది. అయితే దాన్ని కూడా ఎత్తివేయాలని, పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఏసీబీ పిటిషన్‌లో పేర్కొంది. ఈ సమయంలో కేటీఆర్‌కు బెయిల్ మంజూరు చేసినా, రిలీఫ్ ఇచ్చినా, నాట్ టు అరెస్ట్ ఇచ్చినా విచారణకు ఇబ్బందికర వాతావరణం ఉంటుందని ఏసీబీ వెల్లడించింది. నాట్ టు అరెస్ట్‌ను ఎత్తివేయాలని ఏసీబీ మరో పిటిషన్‌ను వేసింది. ఆ పిటిషన్‌కు సంబంధించి ప్రతివాదిగా కేటీఆర్‌ను చేర్చారు. దీంతో కేటీఆర్ కౌంటర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. డిసెంబర్ 31న ఫార్ములా ఈ కార్ రేస్‌పై ప్రభుత్వం వేసిన పిటిషన్‌పైన వాదనలు కొనసాగుతాయి. అలాగే నాట్ టు అరెస్ట్‌పై కేటీఆర్ కౌంటర్ దాఖలు చేసిన తర్వాత వాదనలు జరుగనున్నాయి. ఈ రెండు అంశాలపై డిసెంబర్ 31న ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత తెలంగాణ హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుంది అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# తెలంగాణకు మన్మోహన్‌తో ప్రత్యేక అనుబంధం

మొదటి పేజీ తరువాయి

మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరు కావాలని కేటీఆర్, ఎంపీలను ఆ పార్టీ అధినేత ఆదేశించారు. ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్టుగా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారన్నారు. ఆయనతో తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని కేసీఆర్ అన్నారు."తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు మన్మోహన్ అందించిన సహకారం తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదు. తెలంగాణ కోసం పోరాడిన సమయంలో ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ అండగా నిలిచారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగింది. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో ఆయన అందించిన సహకారం మరువలేనిది. తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్‌కు భారాస తరఫున ఘన నివాళులు" అని కేసీఆర్ అన్నారు.

# కృష్ణా నదిపై ఏపీ వాదనలు అభ్యంతరకరం: తెలంగాణ

కృష్ణ ట్రిబ్యునల్ ముందు ఆంధ్రప్రదేశ్ వాదనలపై తీవ్రంగా అభ్యంతరం తెలిపింది తెలంగాణ ప్రభుత్వం. ఈనెల 6న కృష్ణా ట్రిబ్యునల్ ముందు ఏపీ ప్రభుత్వం వినిపించిన వాదనలపై అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ శుక్రవారం కౌంటర్‌ను దాఖలు చేసింది. ఏపీ ప్రభుత్వం కృష్ణా జిల్లాలను అదనంగా వినియోగించుకోవడానికి కొత్త తీర్పులో జాప్యం కావడానికి ఉద్దేశ పూర్వకంగా వాయిదాలు అడుగుతుందని, తప్పుడు వాదనలను వినిపిస్తుందని తెలంగాణ నీటి పారుదల శాఖ పేర్కొంది. కృష్ణా నది ఏపీ పరివాహక ప్రాంతం తక్కువగా ఉన్నప్పటికీ అధికంగా నీటిని వాడుకుంటుందని తెలంగాణ తెలిపింది. పరివాహక ప్రాంతం ఆధారంగా కేటాయింపులు చేయాలని తెలంగాణ కోరుతుంది. నెట్టెంపాడు, ఏఎంఆర్ పీ నుంచి నీటిని తరలించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తుంది. కృష్ణా ట్రిబ్యునల్ ఆపరేషనల్ ప్రోటోకాల్స్‌పై ఏపీ తరపు సాక్షిని క్రాస్ ఎగ్జామినేషన్ చేసే ప్రక్రియ ముగిసింది. తెలంగాణ వేసిన ఇంటర్ లోకేటరీ అప్లికేషన్ (ఐఏ) పై కౌంటర్ దాఖలు చేయాడానికి ఏపీకి రెండు వారాల గడువు ఇచ్చింది. జనవరి 16, 17 తేదీల్లో తదుపరి విచారణ జరగనుంది.

# పీహెచ్‌డీ విద్యార్థిని బలవన్మరణం.. ముగ్గురు నిందితుల అరెస్టు



హైదరాబాద్: కానిస్టేబుల్ వేధింపులు భరించలేక పరిశోధక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. ఉద్యోగం ఇప్పిస్తానని తండ్రి తీసుకున్న డబ్బు తిరిగివ్వాలని దీప్తిని వేధించడంతో మనస్తాపానికి గురై ఉరేసుకుని బలవన్మరణాని పాల్పడింది. ఈ కేసులో సంగీతరావు, అనిత, ఆమె తండ్రి సోమయ్యను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనిత భర్త అనిల్, సైదులు పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు.నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఘటన వివరాలివీ. నాచారంలోని బాపూజీనగర్ సరస్వతీకాలనీకి చెందిన పులివర్తి దీప్తి(28) హబ్సిగూడలోని ఐఐసీటీ(ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ)లో ప్రాజెక్టు అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. దీప్తి తండ్రి సంగీతరావు ఐఐసీటీలో పనిచేసి పదవీ విరమణ పొందారు. సంగీతరావుకు డీజీపీ కార్యాలయంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బెల్లా అనిల్‌తో పరిచయముంది.సంగీతరావు.. అనిల్ భార్య అనితకు ఐఐసీటీలో ఉద్యోగం ఇప్పిస్తానని రెండేళ్ల క్రితం రూ.15 లక్షలు తీసుకున్నాడు. ఈ ఏడాది సెప్టెంబరు వరకూ ఉద్యోగం ఇప్పించలేదు. దీంతో అనిల్ తన డబ్బు తిరిగివ్వాలని దీప్తిని అడిగేవాడు. డబ్బు తన తండ్రి తీసుకున్నాడని, ఆయన తమతో చాలా ఏళ్ల నుంచి కలిసి ఉండడం లేదని సమాధానం చెప్పింది. అనిల్ పట్టించుకోకుండా తన భార్యతో నాచారం ఠాణాలో ఫిర్యాదు చేయించాడు. దీప్తి, సంగీతరావు మీద ఛీటింగ్ కేసు నమోదైంది. అనిల్, అనిత న్యాయస్థానంలో సివిల్ దావా కూడా వేశారు. మనస్తాపానికి గురైన దీప్తి బుధవారం రాత్రి 10 గంటల సమయంలో చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తల్లి వచ్చి చూసేసరికి అప్పటికే మరణించింది. ఫోన్ తనిఖీ చేస్తే.. సెల్ఫీ వీడియో ఉంది. నాచారం పోలీసులు అనిత, అనిల్, సోమయ్య, సైదులు మీద కేసు నమోదు చేశారు. "నా మరణానికి అనిల్, ఆయన భార్య అనిత, ఆమె తండ్రి సోమయ్య కారణం. నాన్న డబ్బు తీసుకుంటే నామీద నకిలీకేసు నమోదు చేయించి జీవితాన్ని నాశనం చేశారు. ఈ కేసుల మీద పోరాడే స్తోమత లేదు. నా మరణంతోనైనా కుటుంబానికి న్యాయం జరుగుతుంది. నా చావుకు కారణమైన వాళ్లకు శిక్షపడాలి. నా మృతదేహాన్ని వైద్య పరిశోధనకు ఇచ్చేయండి" అని కన్నీరు పెట్టుకుంటూ సెల్ఫీ వీడియో చిత్రీకరించింది. దీప్తి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులర్పించిన ఎమ్మెల్యే, కార్పొరేషన్ చైర్మన్



కబురు న్యూస్ బాన్సువాడ, డిసెంబర్ 27



బాన్సువాడ పట్టణంలోని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి నివాసంలో శుక్రవారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బీర్కూర్ మండల కేంద్రంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా దేశానికి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చి రెండుసార్లు దేశానికి ప్రధాని పదవిని చేపట్టి పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి డాక్టర్ మన్మోహన్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, నాయకులు అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, నార్ల రవీందర్ గుప్తా,గోపాల్ రెడ్డి ,ఎజాస్, అఫ్రోజ్,హకీమ్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ నంది పురస్కారం అందుకున్న సీనియర్ జర్నలిస్ట్ బండ సంగారెడ్డి



కబురు న్యూస్ బాన్సువాడ డిసెంబర్ 27

బాన్సువాడ మండలంలోని తాడ్కోల్ గ్రామానికి చెందిన సామాజికవేత్త సీనియర్ జర్నలిస్ట్ బండ సంగారెడ్డి కు కళానిలయం సంస్కృతిక సంఘ సేవ సంస్థ, విశ్వంభరా తెలుగు దినపత్రిక సంయుక్త ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు, కాచం సత్యనారాయణ, సత్యనారాయణ సీనియర్ జర్నలిస్టు బండ సంగారెడ్డికి స్వర్ణనంది పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ సంగారెడ్డి మాట్లాడుతూ తన సేవలను గుర్తించి నంది పురస్కారాన్ని అందజేసిన సంస్థ ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందని, సమాజానికి నా వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పుష్పలత, సురేందర్, ప్రభావతి, పురుషోత్తం, వెంకటాచారి, సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గత ప్రభుత్వ నిధులతోనే పట్టణంలో అభివృద్ధి పనులు.... మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్

కబురు న్యూస్, బాన్సువాడ, డిసెంబర్ 27



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న బాన్సువాడ నియోజకవర్గంలో ఎక్కడ కొత్తగా అభివృద్ధి పనులు చేపట్టలేదని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతోనే బాన్సువాడ పట్టణంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ అన్నారు. శుక్రవారం ఆయన కబురు ప్రతినిధితో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నియోజకవర్గానికి కేటాయించిన నిధులతోనే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని కాంగ్రెస్ నాయకులు తామే అభివృద్ధి జరుగుతుందని ఫోటోలకు ఫోజులిస్తు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులను చకాచకా సాగాయని, కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలకు ప్రజలు మోసపోయి ఓట్లు వేశారన్నారు. బాన్సువాడ పట్టణంలో గత ప్రభుత్వంలోనే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, అన్ని వార్డులలో సిసి రోడ్లు అభివృద్ధి జరిగాయని, ప్రజలను మభ్య పెట్టేందుకు పట్టణంలో అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెబితే ప్రజలు అన్ని గమనిస్తున్నారని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ నిజామాబాద్ జిల్లా నూతన కార్యవర్గానికి ఘన సత్కారం...

కబురు న్యూస్, బోధన్ డిసెంబర్ 27..

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నిజామాబాద్ జిల్లా కార్యవర్గానికి ఘనంగా సత్కరించారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పోల విట్టల్ రావు, ప్రధాన కార్యదర్శి చిదుర ప్రదీప్, కోశాధికారి నీల భాస్కర్, గౌరవ అధ్యక్షులు బచ్చు అంజయ్య లను శుక్రవారం హైదరాబాద్ నగరంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్తా అభినందించారు. నియామకపత్రాలు అందజేసి పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర



అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్తా మాట్లాడారు. నూతనంగా ఎన్నికైన నిజామాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. ఈ మేరకు నూతన కార్యవర్గం ఆర్య వైశ్యుల అభివృద్ధికి



పాటుపడాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహాసభ ఉపాధ్యక్షుడు ఆగిరి వెంకటేష్, కార్యవర్గ సభ్యులు పోల సుధాకర్, జిల్లా ప్రస్తుత అధ్యక్షులు మోటూరి మురళి, బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# భారత ఆర్థిక వ్యవస్థకు ఆధ్యుడు మన్మోహన్ సింగ్

కబురు న్యూస్,నిజామాబాద్ లీగల్,డిసెంబర్ 27 :

భారత ఆర్థిక వ్యవస్థ ఆందోళనకర స్థాయిలో ఉన్న సమయంలో ఆధ్యుడుగా నిలిచి పలు ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టిన భారత ఆర్థిక శిల్పి మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ అన్నారు.జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హాల్ నిర్వహించిన మన్మోహన్ సంతాప సమావేశంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి బార్ అసోసియేషన్ తరుపున రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం జగన్ న్యాయవాదులనుద్దేశించి ప్రసంగించారు.దేశ ఎగుమతులు,దిగుమతులకు సరిపడ విదేశీ ధ్రవ్యం లేని పరిస్థిస్థులలో నూతన ఆర్థిక సంస్కరణలు 1991లో ప్రవేశపెట్టి ఆర్థిక మంత్రిగా దేశ ప్రజలమన్ననలు చురగొన్న ఆర్థికవేత్తగా అభివర్ణించారు.వ్యాపారవాణిజ్య రంగాలలో భారత





కీర్తిప్రతిష్ఠలు శిఖరాగ్రానికి చేర్చిన రూపశిల్పిగా పేర్కొన్నారు.దేశ ప్రధానమంత్రిగా కూడా మరిన్ని ఆర్థిక సంస్కరణలు తీసుకు వచ్చారని,ప్రజలకు అందుబాటులోకి నూతన చట్టాలను చేర్చిన ఆచరణ శీలి మన్మోహన్ అని జగన్ తెలిపారు.దేశ ఆర్థిక మంత్రిగా,దేశ ప్రధానమంత్రిగా ఎనలేని సేవలు అందించిన ఒక మేధావిని దేశం కోల్పోయిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.ప్రభుత్వ న్యాయవాది అమిదాల సుదర్శన్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ధర్పల్లి





రాజేశ్వర్ రెడ్డి,సీనియర్ న్యాయవాదులు రాజ్ కుమార్ సుబేదార్,ఆకుల రమేశ్,ఆశ నారాయణ ఆర్ రాజలింగం తదితరులు డాక్టర్ మన్మోహన్ సింగ్ భారాతవని కి చేసిన ప్రగతిఫలాలు నేడు దేశ ప్రజలు అనుభవిస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షుడు పెండెమ్ రాజు,కార్యదర్శి దొన్పల్ సురేశ్,కోశాధికారి దీపక్ అయ్యూబ్ మనిక్ రాజ్ రవి,పులి జైపాల్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# బసవన్నకు వినతి పత్రం ఇచ్చిన సమగ్ర శిక్షా ఉద్యోగులు

కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,డిసెంబర్ 27 :

తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం నిజామాబాద్ ఆధ్వర్యంలో ధర్నా చౌక్ వద్ద చేస్తున్న సమ్మెలో భాగంగా 21వ రోజు బసవన్నకు వినతిపత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే.రాజు ,భూపేందర్లు మాట్లాడుతూ,20 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం ఇప్పటివరకు కూడా సమ్మెపై స్పందించకపోవడం బాధాకరమన్నారు.ముఖ్యంగా విద్యాశాఖలో వెన్నుముకైనా సమగ్ర శిక్షా ఉద్యోగుల న్యాయపరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా బసవన్నకు వినతి



పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు.అంతేకాకుండా ప్రభుత్వ పెద్దలు ఇకనైనా కళ్ళు తెరిచి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై దృష్టి పెట్టాలని తక్షణమే రెగ్యులరైజేషన్ చేయాలని పక్షంలో లేని పక్షంలో భానున్న రోజుల్లో ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతం చేస్తామని తెలియజేశారు.కార్యక్రమానికి సంఘీభావం తెలియజేయడానికి ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు సుదన్ లింగయ్య పోషన్న రాజేశ్వర్ విజయ్ లింగయ్య మరియు ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మేందర్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ నాయకులు కాంతారావు పవన్ కుమార్ చంద్రశేఖర్ జాతీయవాద ఉపాధ్యాయ సంఘం నాయకులు కొండ రామ్మోహన్రావు మరియు సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ కోశాధికారి ప్రసాద్ రాణి సుప్రజా కవిత కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ కి నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు

కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,డిసెంబర్ 27 :

దేశ ఆర్థిక సంస్కర్త మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం తుది శ్వాస విడిచిన సందర్భంగా శుక్రవారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశ వేణు ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కేశ వేణు మాట్లాడుతూ,మన్మోహన్ సింగ్ ప్రధానిగా దేశానికి ఏనలేని సేవలు చేశారని,ముఖ్యంగా దేశాన్ని ఆర్థిక రంగంలో ముందుకు నడిపి ఆర్థిక వ్యవస్థను బలోపితం చేసి ప్రపంచ దేశాల సరసన భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపిన వ్యక్తి అని,మన్మోహన్ సింగ్ సేవలు ఎన్నటికీ మరువలేనివని ఆయన అన్నారు.పేద కుటుంబంలో పుట్టి దేశానికి



ప్రధానిగా సేవలు అందించిన ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని,ఆర్థిక శాస్త్రంలో ఉపాధ్యాయునిగా విద్యను బోధించి దేశ ఆర్థిక మంత్రి దాకా ఎదిగి దేశ ఆర్థిక వ్యవస్థను సరైన మార్గంలో నిలిపిన మహోన్నత వ్యక్తి అని,మన్మోహన్ సేవలు దేశ ప్రజలకు ఆయన అందించిన హక్కులు ఎన్నటికీ మరువలేవని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుకుంటూ నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంత రెడ్డి రాజారెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,జిల్లా ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు వేణురాజ్,సేవాదళ్ సంతోష్,ఓబీసీ రాజ నరేందర్ గౌడ్,ఫిషర్మెన్ చైర్మన్ శ్రీనివాస్,మాజీ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ,మాజీ యూత్ కాంగ్రెస్ నగర అధ్యక్షులు ప్రీతం,మాజీ మేయర్ ఆకుల సుజాత,లవంగ ప్రమోద్,సంఘం సాయిలు,ఆకుల మహేందర్,దాత్రిక భాస్కర్,ఎన్ఎస్ యుఐ నాయకులు సాయికిరణ్,నరేంద్ర సింగ్,తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించిన పలువురికి కమ్యూనిటీ సర్వీస్ పనిష్మెంట్...


కబురు న్యూస్,బోధన్ డిసెంబర్ 27..

బోధన్ పట్టణంలో బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న ముగ్గురు యువకులు, రాకాసిపేట్ లోని గోసంగి కాలనీలో గొడవ పడిన ఐదుగురు యువకులపై కేసు



నమోదు చేసి కోర్టులో హాజరుపర్చడం జరిగిందని పట్టణ సీఐ వెంకటనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ శేష తల్ప సాయి ముందు 8మందిని హాజరుపరచగా వారికి ఒకరోజు కమ్యూనిటీ సర్వీస్ పనిష్మెంట్ లో భాగంగా కోర్టు ఆవరణలో పరిసరాలను శుభ్రం చేయాలని ఆదేశించినట్లు సీఐ పేర్కొన్నారు.

## దేశానికి ప్రధానిగా మన్మోహన్ చేసిన సేవలు ఎనలేనివి.... డెలిగేట్ కొట్టం మనోహర్




కబురు న్యూస్, బాన్సువాడ డిసెంబర్ 27

దేశ ప్రధానిగా మన్మోహన్ సింగ్ బడుగు బలహీన వర్గాల సంక్షేమంతోపాటు దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో ఆయన చేసిన సేవలు ఎనలేనివని డిసిసి డెలిగేట్ కొట్టం మనోహర్ అన్నారు. శుక్రవారం కోటగిరి మండల కేంద్రంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిసిసి డెలిగేట్ కొట్టం మనోహర్ మాట్లాడుతూ దేశానికి ఆర్థిక మంత్రిగా, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్, ప్రధానిగా మన్మోహన్ సింగ్ చేసిన ఆర్థిక సంస్కరణల వల్ల దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంతోపాటు ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి పేద మధ్యతరగతి ప్రజలకు ఉపాధి కల్పించిన మహనీయుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు షహీద్, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మన్మోహన్ సింగుకు నివాళు లర్పించిన సమగ్ర శిక్ష ఉద్యోగులు



కబురు న్యూస్,నిజామాబాద్ టౌన్,డిసెంబర్ 27 :



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో గల ధర్నా చౌక్ వద్ద దీక్షా శిబిరంలోనే సమగ్ర శిక్ష ఉద్యోగులు డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కె.రాజు మాట్లాడుతూ,రెండు సార్లు దేశ ప్రధానిగా,మచ్చలేని రాజనీతిజ్ఞుడిగా,అలాగే పీ.వి నరసింహారావు హయాంలో తన ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి బాటలో నడిపించిన మహనీయుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని పేర్కొన్నారు.అంతేకాకుండా ఉపాధి హామీ పథకం,సమాచార హక్కు చట్టం,విద్యా హక్కు తదితర చట్టాలను తీసుకొచ్చి ,దేశ ప్రజలకు ఉపాధి మరియు హక్కులను ఉచిత విద్యను కల్పించిన మహనీయుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గారు మరియు కోశాధికారి ప్రసాద్,మహిళా అధ్యక్షురాలు గంగామణి,సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం నాయకులు రాజు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 29న నిజామాబాదుకు రానున్న కల్వకుంట్ల కవిత

- డిచ్ పల్లి నుండి సుభాష్ నగర్ వరకు భారీ ర్యాలీ...
- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి...

కబురు న్యూస్,నిజామాబాద్,డిసెంబర్ 27 :



అక్రమ కేసులో బీజేపీ పార్టీ ఎన్ని నిర్బంధాలకు గురి చేసినా మొక్కవోని ధైర్యంతో ప్రజా క్షేత్రంలో పోరాటం సాగిస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ నెల 29వ తేదీన నిజామాబాద్ కు విచ్చేయుచున్నారని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.ఈ నెల 29న ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరి నిజామాబాద్ కు చేరుకుంటారని పేర్కొన్నారు.ఈ క్రమంలో డిచ్ పల్లి వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనస్వాగతం పలుకుతారని తెలిపారు.అనంతరం బైపాస్ రోడ్డు మీదుగా సుభాష్ నగర్ ఎస్ఎఫ్ఎస్ సర్కిల్ వరకు బీఆర్ఎస్ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఎస్ఎఫ్ఎస్ సర్కిల్ వద్దనున్న తెలంగాణ తల్లి విగ్రహానికి ఎమ్మెల్సీ కవిత పుష్పాంజలి ఘటిస్తారు.అక్కడే ప్రజలను,బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్సీ కవిత ప్రసంగిస్తారని జీవన్ రెడ్డి వెల్లడించారు.

## చీటింగ్ కేసులో ఇద్దరు వ్యక్తులకు జైలు శిక్ష...

కబురు న్యూస్,బోధన్ డిసెంబర్27..

చీటింగ్ కేసులో ఇద్దరు వ్యక్తులకు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ పూజిత ఒక సంవత్సరం మూడు నెలల జైలు శిక్ష విధించినట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం 2013సంవత్సరంలో బోధన్ ఠాణాలో నమోదు ఐనా చీటింగ్ కేసులో నేరం రుజువు కావడంతో నేరస్తులు ఆవుల జగన్ మోహన్ రావు, ఆవుల జీవన్ బాబు లకు ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం.పూజిత శుక్రవారం ఒక ఏడాది 3నెలల పాటు జైలు శిక్షతో పాటు 2000 రూపాయల జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేసు విచారణ కు సహకరించిన ఎస్ఐ కిషన్, సీఐ వెంకట నారాయణ, కోర్ట్ కాన్స్టేబుల్స్ సృజన్, లక్ష్మణ్ లను సీపీ అభినందించారు.

## ఉరివేసుకుని ఒకరి ఆత్మహత్య...

కబురు న్యూస్,బోధన్ డిసెంబర్ 27..

బోధన్ పట్టణానికి చెందిన అరుగొండ మల్లయ్య కుమారుడు మహేష్ (30) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మృతుడు మహేష్ గత కొంతకాలంగా విపరీతమైన కడుపునొప్పితో బాధపడుతున్నాడని, నొప్పి భరించలేక తేది 26న గురువారం ఇంటి నుండి వెళ్లి అదే రోజు రాత్రి 11 గం.ల సమయంలో సాలూర గ్రామ శివారులో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని వివరించారు. మృతుని భార్య అరుగొండ మౌనిక శుక్రవారం ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## మాజీ ప్రధానికి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించిన యువకులు



కబురు న్యూస్, బాన్సువాడ డిసెంబర్ 27

బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట గ్రామంలో యువకులు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి నివాళిగా కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను బలపరచడంతోపాటు పేద ప్రజలకు ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించడంతోపాటు, ప్రభుత్వంలో సమాచారాన్ని తెలుసుకోవడానికి సమాచార హక్కు చట్టాన్ని తీసుకురావడంతోపాటు అవినీతిని అరికట్టడానికి సమాచార హక్కు చట్టాన్ని తీసుకువచ్చిన మహనీయుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు పనిందర్ గౌడ్, కిరణ్, ప్రశాంత్, శివ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు

## ముబారక్ నగర్ కు చెందిన మహిళా అదృశ్యం

కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్,డిసెంబర్ 27 :



నిజామాబాద్ నగర శివారులోని ముబారక్ నగర్ అశోక రెసిడెన్సి ఫెస్ 2 కు చెందిన తెలంగు విజయలక్ష్మి 69 అదృశ్యమైనట్లు రూరల్ ఎస్సై ఆరిఫ్ శుక్రవారం తెలిపారు.ఈనెల 26వ తేదీన ఇంటి నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్లిన మహిళ తిరిగి రాలేదు.దీంతో చుట్టుపక్కల వెతికిన ఆచూకీ దొరకకపోవడంతో రూరల్ పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన దరఖాస్తు మేర మిస్సింగ్ కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.సదరు మహిళలకు మానసిక పరిస్థితి సరిగా లేదని ఎస్ఐ పేర్కొన్నారు. ఎవరైనా గుర్తుపట్టి ఉంటే 87126 59849, 8712659847 నంబర్లకు సమాచారం అందించగలరని సూచించారు.

## ఆలయంలో చోరీకి యత్నించిన వ్యక్తి అరెస్ట్

కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్,డిసెంబర్ 27 :



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గౌతమ్ నగర్ లో గల మార్కండేయ మందిరంలో దొంగతనానికి యత్నించిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు మూడవ టౌన్ ఎస్సై హరిబాబు తెలిపారు.శుక్రవారం తెల్లవారుజామున మార్కండేయ మందిరంలోని దొంగతనానికి ఓ వ్యక్తి యత్నిస్తుండగా స్థానికులు డయల్ 100 కు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకొన్నారు.సదరు వ్యక్తి పేరు ఉగాడే దత్తు గా పోలీసులకు గుర్తించారు.ఆలయ పూజారి నాగభూషణం ఇచ్చిన ఫిర్యాదు మేర కేసు నమోదు చేశారు.

## మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కు ఘన నివాళులు...



కబురు న్యూస్,బోధన్ డిసెంబర్ 27..

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడాడారు. ఎన్నో దేశాలు ఆర్థిక సంక్షోభాలు ఎదుర్కున్న, తన దూరదృష్టి ఆర్థిక చాణిక్యలతో భారత దేశాన్ని ముందుకు నడిపిన దీరశాలి మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, సీనియర్ నాయకులు దాము, హరికాంత్ చారి, గుండేటి శంకర్, తలారీ నవీన్, అర్షద్ పాషా, ఖలీం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి మూడు రోజులు జైలు శిక్ష

కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్,డిసెంబర్ 27 :

నిజమాబాద్ జిల్లా కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ ఒకరికి మూడు రోజుల జెర్రీ శిక్ష విధిస్తూ ఆ మెజిస్ట్రేట్ తీర్పు ఇచ్చినట్లు ట్రాఫిక్ సిఐ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఇటీవల ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ లో 12 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారిని ఈ రోజు సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా 11 మందికి 15500/- జరిమానా విధించగా, చంద్రశేఖర్ కాలనీకి చెందిన షేక్ అబ్బాస్ అనే వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష విధిస్తూ మెజిస్ట్రేట్ తీర్పులిచ్చారు.

### మరొకరికి జైలు శిక్ష...

నగరంలోని వన్ టౌన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ అర్బస్ ఖాన్ అనే వ్యక్తికి మూడు రోజులు జైలు శిక్ష విధిస్తూ మెజిస్ట్రేట్ తీర్పునిచ్చారు. గురువారం రోజున వన్ టౌన్ పోలీసులు డ్రంక్ అండ్ తనిఖీలు నిర్వహించగా ఆర్బస్ ఖాన్ ను డ్రంక్ అండ్ డ్రైవ్ లో అదుపులోకి తీసుకున్నారు. అతని ఈరోజు మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచగా, మూడు రోజులు శిక్ష విధిస్తూ తీర్పించినట్లు వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి తెలిపారు.

## ఆర్థిక ఇబ్బందులతో గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

కబురు న్యూస్,నిజామాబాద్ క్రైమ్,డిసెంబర్ 27 :



నిజామాబాద్ జిల్లా మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆర్థిక ఇబ్బందులతో మహేందర్ అనే వ్యక్తి గడ్డి మందు ఆత్మహత్య చేసుకున్నట్లు మాక్లూర్ ఎస్సై రాజశేఖర్ శుక్రవారం తెలిపారు. మండలానికి చెందిన కారం మహేందర్ (45) నూతన ఇల్లు కట్టుకోవడానికి తప్పు చేశాడు. ఈ విషయంలో ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కబురు న్యూస్, రామగిరి ప్రతినిధి డిసెంబర్ 27

పెద్దపెల్లి జిల్లా రామగిరి మండల భోజన కార్మికుల మండల మహాసభ నిర్వహించడం జరిగింది ఈ మహాసభ బొల్లపల్లి రజిత గారి అధ్యక్షతన జరిగినది నూతన మండల కమిటీ ఎన్నిక జిల్లా ప్రధాన కార్యదర్శి పూసాల రమేష్ గారు నిర్వహించి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యపై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 23 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికులను వెట్టిచాకిరి చేయిస్తున్నాయని అరకురా మెస్ బిల్లులు పెంచుతూ రెండు కూరలు వండాలని మార్కెట్లో ఏడు రూపాయలు 8 రూపాయలు కోడి గుడ్డు ఉంటే ఐదు రూపాయలు ఇస్తూ పెట్టాలని అధికారులు కార్మికులను వేధిస్తున్నారని మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇస్తూ కోడిగుడ్లను నిత్యవసర వస్తువులను మొత్తం అంగన్వాడికి ఎలాగైతే సరఫరా చేస్తారో సరఫరా చేయని యెడల సంక్రాంతి తర్వాత సమ్మె తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అని తెలిపారు రామగిరి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లపల్లి లక్ష్మణ్ మండల అధ్యక్షురాలు రజిత ప్రధాన కార్యదర్శి వరలక్ష్మి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెకు మా రామగిరి మండలం సిద్ధంగా ఉన్నామని తెలిపారు

అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ విజయ, కొత్తపల్లి సుజాత, సిద్ధ శైలజ, ముత్తెర వేణి సంజన, సునీత పాల్గొన్నారు.

## మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు



- మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు....

కబురు న్యూస్, ఇల్లందకుంట డిసెంబర్ 27....

భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా ,రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రుల శాఖ సలహాదారుగా ,ఆర్థిక మంత్రిత్వ శాఖ కార్యదర్శిగా ,ప్రణాళిక సంఘం చైర్మన్ గా ఆర్బిఐ గవర్నర్ వివిధ హోదాలలో పనిచేసిన మన్మోహన్ సింగ్ చనిపోవడందేశానికి తీరని లోటు అన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ 1991 ,2004లో తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న దేశాన్ని తన నైపుణ్యం ,పనితీరుతో గట్టెక్కించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించి ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావానికి కృషి చేశారన్నారు విద్యాహక్కు చట్టం సమాచార హక్కు చట్టం ఆహార భద్రత చట్టం ఉపాధి హామీ చట్టం వంటి కీలక నిర్ణయాలు మన్మోహన్ సింగ్ కాలంలోనే అమల్లోకి వచ్చాయా అన్నారు. ఈ కార్యక్రమంలో 18 గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ ఎస్ యూ ఐ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- త్యాగాల చరిత్ర, పోరాటాల చరిత్ర ఎర్రజెండాది..
- సీపీఐ మండల కార్యదర్శి గోవిందుల రవి

కబురు న్యూస్, డిసెంబర్ 27...

భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సిపిఐ జండాను హుజురాబాద్ మండలంలోని అంబేద్కర్ కూడలి వద్ద జెండాను ఎగురవెయ్యడం జరిగింది.

ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి గోవిందుల రవి మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం మొట్టమొదటి సరిగా సంపూర్ణ స్వరాజ్యం కావాలని నినాదాలిచ్చి 1925 డిసెంబర్ 26 నాడు కాన్పూర్ నగరంలో సిపిఐ పార్టీని ఏర్పాటు చెయ్యడం జరిగిందని ఆపట్టి నుండి నేటివరకు కార్మికవర్గ దృక్పథం తో సమసమాజ లక్ష్యంతో ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం,పున్నావురాయిలర్ పోరాటం,తెబాగా పోరాటం లాంటివెన్నో పోరాటాలు చేసి వేలాదిమంది కార్యకర్తలను పోగొట్టుకొని కోట్లాదిమంది ప్రజలకు లక్షలాది ఎకరాలను పంచిన చరిత్ర ఈ దేశంలో కేవలం కమ్యూనిస్టు పార్టీకి మాత్రమే ఉందన్నారు. తాము నమ్మకున్న సిద్ధాంతం కొరకు ప్రజలను మతం,కులం, ప్రాంతం పేరిట రాజకీయలు చెయ్యకుండా,డబ్బులతో రాజకీయాలు చెయ్యకుండా ఇచ్చిన సోషలిస్టు సమసమాజ స్థాపన నినాదంతోనే



పనిచేస్తున్న ఏకైక సిద్ధాంతం కల పార్టీ సిపిఐ మాత్రమే అన్నారు.నేడు బూర్జువా పార్టీలు పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ వారికి పనుల్లో రాయతీలు ఇస్తూ,లక్షల కోట్ల రూపాయలు రుణాలు మాపిచేస్తున్నాయని కానీ పేద మధ్యతరగతి ప్రజల పై ఎన్నాడు లేని ఊహించని విదంగా అనేక రకాల పన్నులను వేసి భారం మోపుతుందని,ప్రజల సమస్యలైన విద్య,వైద్యం,ఉపాధి లాంటి అంశాలు మాట్లాడకుండా మతం,దేవుడు పేరుతో ప్రజలను పక్కదారి పట్టిస్తున్నాయని కావున ప్రజలకు వాస్తవాలను చెప్పి బీజేపీ చేస్తున్న అబద్ధలను తిప్పికొట్టాల్సిన అవసరం ముఖ్యంగా కమ్యూనిస్టు కార్యకర్తల పైనే ఉందని అన్నారు. ప్రజలకు ఉచిత విద్య,వైద్యం, నివాస గృహాలు,చదువుకు తగ్గ ఉపాధి,కార్మిక భద్రత,వయస్సు పై బడిన వారికి జీవించే హక్కు లాంటి వి కేవలం కమ్యూనిస్టు ప్రభుత్వాలతోనే సాధ్యమని,నేడు ప్రజలు కనీస నిత్య



జీవిత అవసరాలు తీర్చుకోవడం కోసం అనేక కష్టాలు పడుతున్నారని ఈ దేశంలో 99 శతంగా ఉన్న ప్రజలు కార్మికులేనని ఆ కార్మికుల సమస్యలు తీరాలంటే కేవలం కమ్యూనిస్టు పార్టీ చెప్పే కార్మిక రాజ్యం ఏర్పాటుతోనే సాధ్యమని కావున సిపిఐ శతబ్ది ఉత్సవాల సందర్భంగా సిపిఐ నాయకులు పనిచెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళ సమిక్ష జిల్లా సహాయ కార్యదర్శి గరిగే శారదా, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శి రాము ఏఐవైఎఫ్ కన్వీనర్ లంకదాసరి కళ్యాణ్, సిపిఐ మండల నాయకులు గరిగె రాములు, సంపత్, అనిల్ కుమార్, రవి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో పలు చోట్ల తనిఖీలు నిర్వహించిన పోలీసులు ...

కబురు న్యూస్, జమ్మికుంట డిసెంబర్ 27......






కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం లో న్యూ ఇయర్ వేడుకలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా రైల్వే స్టేషన్, బస్ స్టేషన్, పాన్ షాపులు రోడ్ ల మీద పోలీస్ లు తనికీలు నిర్వహించారు,గంజాయి,డ్రగ్స్ ,ఎలాంటి మత్తు పదార్థాలు వినియోగించినా ,సరఫర చేసిన ,ప్రజలకు ఎవరైనా ఇబ్బంధి కలిగెట్లు ప్రవర్తించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ,ఎవరిమీద ఐనా అనుమానం కలిగినా వెంటనే పోలీసుల దృష్టి కి తీసుకెళ్లాలని ఏసీపీ శ్రీనివాస్ జి సూచించారు.ఎలాంటి గొడవలు జరగకుండా న్యూ ఇయర్ వేడుకలను వారి వారి ఇంట్లో అందరు సంతోషంగా జరుపుకోవలని ప్రజలకు సూచించినారు. అడ్వాన్స్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు .ఇ తనికీలు ఇలాగే కొనసగుతాయి అని తెలిపారు ,ఇ కార్యక్రమం లో ఏసీపీ శ్రీనివాస్ జి , జమ్మికుంట టౌన్ సిఐ వరగంటి రవి , వీణవంక ఎస్ ఐ తోట తిరుపతి , ప్రొబేషనరీ ఎస్ ఐ భార్గవ్ ,ఇల్లందకుంట ఎస్ ఐ యూనస్ అలీ సార్ మిగతా పోలీస్ సిబ్బంది 30 మంది వరకు ప్రోగ్రాం లో పాల్గొన్నారు

## ఛలో కరీంనగర్.మాదిగ కళా నాయకుల సన్నాహక సమావేశం..

కబురు న్యూస్, జమ్మికుంట డిసెంబర్ 27.

తేదీ 28 12 2024 శనివారం ఉదయం 10:30 గంటలకు స్థలం కరీంనగర్ ప్రెస్ క్లబ్.కరీంనగర్ జిల్లా మాదిగ కళా నాయకులకు మాదిగ దండోరా ఉద్యమ వందనాలు...ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు, వెయ్యి గొంతులు-లక్ష డప్పులు మహా ప్రదర్శన నిర్వహణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏపూరి సోమన్న నేతృత్వంలో జనవరి 3వ తారీకు నుండి ఫిబ్రవరి 3 వరకు జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా శనివారం 10:30 గంటలకు కరీంనగర్ జిల్లా కళా నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుంది.కరీంనగర్ జిల్లా పరిధిలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గాలు అన్ని మండలాలు అన్ని గ్రామాల కవులు, రచయితలు గాయకులు, పురుషుల, మహిళా డప్పు కళా బృందాలు,



మాదిగ ఉపకులాల వృత్తి కళాకారులు,కళా సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి, వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన నిర్వహణ కమిటీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఒల్లాల వాణి , తెలంగాణ మాదిగ రచయితల వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ ముక్కెర సంపత్ కుమార్, ప్రముఖ డప్పు వరల్డ్ గిన్నిస్ రికార్డు అవార్డు గ్రహీత అంబాల (ప్రభు),ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎమ్మార్పీఎస్, జిల్లా కార్యవర్గంతో పాటు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు పాల్గొనునున్నారు.రామంచ భరత్. వెయ్యి గొంతులు-లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన నిర్వహణ కమిటీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్.

## మన్మోహన్ సింగ్ ఘన నివాళి...

- ఆర్థిక సంస్కరణ రూప కర్త మన్మోహన్ సింగ్...
- కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు....



- పార్టీ అధ్యక్షుడు బసవయ్య గౌడ్....

కబురు న్యూస్,శంకరపట్నం డిసెంబర్ 27



భారత మాజీ ప్రధానమంత్రి ఆర్థిక సంస్కరణ రూపకర్త మన్మోహన్ సింగ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గంలో శంకరపట్నం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఈ నెల 26న మృతిచెందగా, మృతికి సంతాపంగా మన్మోహన్ సింగ్ చిత్రపటానికి, పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బసవయ్య గౌడ్ మాట్లాడారు. దేశ ఆర్బిఐ గవర్నర్ గా ,ఆర్థిక శాఖ మంత్రిగా, దేశ ప్రధానమంత్రిగా దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అనేక సంస్కరణ సృష్టించిన ఆర్థిక సంస్కరణల ఘనుడు మన్మోహన్ సింగ్ ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, సంస్కరణలు చేసిన సేవలు, నేటికీ పేద బడుగు బలహీన వర్గాలకు అందుతున్నాయని, మన్మోహన్ సింగ్ మృతి యావత్ దేశ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టిన ఆర్థిక అభివృద్ధి, సంస్కరణలే నేటికీ ప్రపంచ దేశాలతో పోటీపడి ఆర్థిక అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళి, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఆడెపు అజయ్, యూత్ కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు మహమ్మద్ షారుక్, నాయకులు మహమ్మద్ షారుక్, జహంగీర్, రాజయ్య, వీరయ్య, తో పాటు తదితరులు ఉన్నారు.

## భారత్ ఆర్థిక అభివృద్ధి సృష్టికర్త మన్మోహన్ సింగ్..

- దేశ ఆర్థిక ప్రగతికి మన్మోహన్ సింగ్ పునాదులు..
- మన్మోహన్ మృతిపట్ల ఎమ్మెల్యే కవ్వంపల్లి నివాళి..

కబురు న్యూస్,శంకరపట్నం డిసెంబర్ 27

దేశ ఆర్థిక ప్రగతికి పునాదులు వేసిన గొప్ప ఆర్థికవేత్త, సంస్కరణశీలి, భారత్ ఆర్థిక అభివృద్ధి సృష్టికర్త డాక్టర్ మన్మోహన్ సింగ్ అని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ డిసెంబర్ 26న మృతి చెందగా మృతికి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా శుక్రవారం ఎల్ఎండీ కాలనీలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆ మహనీయుని చిత్రపటానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్ మృతికి సంతాపసూచకంగా రెండు నిముషాలు మౌనం పాటించారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లడుతూ మన్మోహన్ సింగ్ మృతి దేశానికే దిగ్భ్రాంతి కలిగించిందని ఆయన పేర్కొన్నారు. ఆయన మరణంతో దేశం ఒక గొప్ప ఆర్థిక మేథావిని కోల్పోయిందన్నారు.1991లో నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థ దివాళాకు దగ్గరగా ఉందని, అలాంటి అమానకర పరిస్థితుల నుంచి గర్వంగా తలెత్తుకునేలా దేశాన్ని ఆర్థికంగా శక్తివంతం చేసిన





ఘనత మన్మోహన్ కే దక్కుతుందని డాక్టర్ కవ్వంపల్లి కొనియాడారు. మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టిన సంస్కరణలు, పారిశ్రామిక క్రమబద్ధీకరణలతో సంపద సృష్టి జరగడంతో దేశ ఆర్థిక పరిస్థితులు ఉన్నఫళంగా మారిపోయాయన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను మార్చే శక్తి మన్మోహన్ సింగ్ కు మాత్రమే ఉందని ఆర్థిక సంస్కరణల పితామహుడైన పీవీ నరసింహారావు బలంగా విశ్వసించారని, పీవీ విధానాల అమలులో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గుర్తు చేశారు.

ఆర్థికరంగంపైననే కాకుండా ప్రజా పాలనపై కూడా మన్మోహన్ సింగ్ తనదైన ముద్ర వేసుకున్నారని ఆయన చెప్పారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న కాలంలోనే అనేక పథకాలను ప్రవేశపెట్టారని, అందులో ఆధార్ కార్డ్, వంద రోజుల పని కల్పనకు ఉద్దేశించిన జాతీయ ఉపాధి హామీ పథకం వంటి మహత్తర పథకాలున్నాయన్నారు. పదేళ్ల పాలనలో విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని తిరుగులేని శక్తిగా మన్మోహన్ సింగ్ తీర్చిదిద్దారన్నారు. డాక్టర్ సింగ్ భారత ప్రభుత్వంలో వాణిజ్య మంత్రిత్వశాఖ ఆర్థిక సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రధాన ఆర్థిక సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం డిప్యూటీ ఛైర్మన్గా, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ గా, ప్రధానమంత్రి సలహాదారుగా, యూనివర్శిటీ గ్రాంట్స్ కమిటీ ఛైర్మన్ గా ఎనలేని సేవలందించారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మోరపల్లి రమణారెడ్డి, బి.రాఘవరెడ్డి, ఊట్కూరి వెంకట రమణారెడ్డి,ఐరెడ్డి మహేందర్ రెడ్డి, గుడిసె అయిలయ్య, పసుల వెంకటి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, పడాల శంకరయ్య, పోలు రాము, రమేశే, మామిడి అనిల్ కుమార్,భాస్కర్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి,రెడ్డిగాని రాజు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘ భవనానికి ప్రొసీడింగ్ అందజేత

కబురు న్యూస్,డిసెంబర్ 27

మల్లాపూర్ మండల లోని చిట్టాపూర్ గ్రామ పద్మశాలి సంఘ భవన నిర్మాణానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ నిధుల నుండి 4 లక్షల రూపాయలు మంజూరు కాగా అట్టి ప్రొసీడింగ్ కాపీని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఈరోజు పద్మశాలిలకు అందజేశారు నిధులు మంజూరు చేసిన ఎంపీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో గోపిడి శ్రీనివాస్ రెడ్డితో రుద్ర శ్రీనివాస్ సుకిందర్ గౌడ్ యాదగిరి బాబు ప్రశాంత్ సంఘసభ్యులు పాల్గొన్నారు



# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**- మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన కూన శ్రీశైలం గౌడ్**





**కబురు న్యూస్,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా డిసెంబర్ 27**

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.భారతదేశ ఆర్థిక , ఆధ్యాత్మిక , ఆధ్యుడు మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్1982 నుండి 1985 వరకు ఆర్.బి.ఐ గవర్నర్, 1991 నుండి 1996 వరకు భారతదేశ ఆర్థిక మంత్రిగా మరియు 2004 నుండి 2014 దేశ ప్రధానిగా పనిచేసి భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ప్రత్యేకసంస్కరణలు రూపొందించారు. అలాగే పేద ప్రజల మనుగడ కోసం ఉపాధి హామీ పథకం, ఆహార భద్రత పథకలు ప్రవేశపెట్టి విదేశీ వ్యాపార వర్తక పెట్టుబడులను ఆకర్షించారు.భారతదేశ చరిత్రలోనే మొదటిసారిగా రుణమాఫీ పరిచయం చేసిన మహోత్తముడు మన్మోహన్ సింగ్ 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా మూడు కోట్ల మంది రైతులకు 72,000 కోట్ల రుణమాఫీ మన్మోహన్ సింగ్ హయాంలో జరిగింది అన్నారు.ఉమ్మడి తెలుగు రాష్ట్రాల చిరకాల కోరిక రాష్ట్ర విభజన అనుకూల,అననుకూల పరిస్థితులను ఆలోచించి రాష్ట్ర విభజనకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు అని తెలిపారు.ఈ సంతాప కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ కౌన్సిలర్ ఆరిఫ్ కంటెస్టెంట్ కార్పొరేటర్స్ బండి శ్రీనివాస్ గౌడ్, బాలప్ప, ఇలయ్యగౌడ్, శ్రీనివాస్ యాదవ్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, బలరాం, చౌడశ్రీనివాస్, కూన రాఘవేందర్ గౌడ్, నాగిళ్ల శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచ్, ఏమో సాగర్, గౌరీశెట్టి శివ, కృష్ణ యాదవ్, సుశాంత్, మధు, అరుణ్ గౌడ్, కే శంకర్, విజయ్ గుప్తా, తోకల శ్రీను, సంతోష్, వీరబాబు, బిల్లా, గుమస్తా మధుసూదన్, అరుణ్ కుమార్, రామకృష్ణారెడ్డి, భాగ్యలక్ష్మి మరియు మైనార్టీ నాయకులు ఖాజా భాయ్, చాంద్ పాషా, షాకీర్, మక్బుల్ బాయ్, లాల్ మహమ్మద్, చోటు, తోఫిక్, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ కేంద్రం ఆధ్వర్యంలో ఆటల పోటీలు...

## క్రీడాకారులకు ఆహ్వానం...

**- చైతన్య ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షులు కర్రె నాని..**

**కబురు న్యూస్, వీణవంక, డిసెంబర్ 27.**




వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో స్కూల్ గ్రౌండ్ లో నెహ్రూ యువ కేంద్రం, యువ చైతన్య ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో 29 తేదీన ఆదివారం రోజున( కబడ్డీ, షెటిల్, రన్నింగ్, వాలీబాల్,) పోటీలు నిర్వహించడం జరుగుతుందని,వాలీబాల్, కబడ్డీ పోటీలలో గెలుపొందిన వారికి నాలుగు వేల రూపాయల క్రీడా సామాగ్రిని, సెకండ్ విన్నర్ కి ట్రోఫీ మెడల్స్ అందించడం జరుగుతుందని,ఆసక్తి గల యువజన సంఘాలు, క్రీడాకారులు,యూత్ అధ్యక్షుడు కర్రె నాని (9989139012,), రాము (8374356349), అనిల్ (8179064485) నంబర్లలో సంప్రదించగలరని, గెలుపొందిన జట్లు జిల్లాస్థాయిలో పాల్గొనడం జరుగుతుందని, యూత్ అధ్యక్షులు కర్రె నాని ప్రకటనలో తెలిపారు.

## ఆర్థిక అభివృద్ధి సృష్టికర్త మన్మోహన్ సింగ్...

**- మానవతావాది...**
**- సీనియర్ న్యాయవాది చౌడమల్ల వీరస్వామి...**

**కబురు న్యూస్, శంకర పట్నం డిసెంబర్ 27**




భారత్ ఆర్థిక అభివృద్ధి సృష్టికర్త దివంగత భారత మాజీ ప్రధాని మానవతావాది మన్మోహన్ సింగ్ అని సీనియర్ న్యాయవాది మాజీ సర్పంచ్ చౌడమల్ల వీరస్వామి అన్నారు. శుక్రవారం కార్యాలయంలో మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి మాట్లాడారు. దేశ రిజర్వ్ బ్యాంక్, ఆర్బిఐ గవర్నర్గా దేశ ఆర్థిక శాఖ మంత్రిగా, దేశ ప్రధానిగా మన్మోహన్ సింగ్ ప్రవేశపెట్టిన అనేక సంస్కరణలు వాటి ఫలితాలే యావత్ భారతదేశం, ప్రపంచ దేశాలతో పోటీపడుతూ ఆర్థిక అభివృద్ధిలో ముందంజలో ఉందని, ఆర్థిక అభివృద్ధి సంస్కరణల సృష్టికర్త డిసెంబర్ 26న ఢిల్లీలోని ఎయిమ్స్ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి 92 సంవత్సరాల మన్మోహన్ సింగ్ , తన మేదస్సుతో దేశానికి ఎనలేని సేవలు అందించారని, మన్మోహన్ సింగ్ ఆత్మ శాంతి చేకూరాలని, మన్మోహన్ సింగ్ సేవలను వీరస్వామి కొనియాడారు.

# రైతుల కష్టాలు పట్టని విద్యుత్ శాఖ ఉద్యోగులు...

**- ఎన్ని విన్నపాలు చేసిన నిర్లక్ష్యంగా...**
**- ట్రాన్స్ ఫార్మర్ ఫీజులు దగ్ధం... ఆందోళనలో రైతులు...**

**కబురు న్యూస్, శంకరపట్నం డిసెంబర్ 27**




రైతుల కష్టాలను పట్టించుకోని విద్యుత్ శాఖ ఉద్యోగులు, సిబ్బంది. సిబ్బంది నిర్లక్ష్యంతో ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఉన్న ఫీజులు షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన ఘటన జరిగిందని అంబాలాపూర్ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడారు కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గంలో శంకరపట్నం మండలం అంబాలాపూర్ గ్రామంలో గల ఎస్ఎస్ 2 ట్రాన్స్ ఫార్మర్ వద్ద ఉన్న ఫీజుల లో సార్ సర్కిల్ ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఉద్యోగులకు విన్నవించడంతో, మరమ్మతు చేయుటకు సామాను కొనుగోలు చేసేందుకు, డబ్బులు కావాలంటే వేల రూపాయలను రైతులను జమ చేసి విద్యుత్ శాఖ ఉద్యోగి చెల్లించామని, విద్యుత్ శాఖ ఉద్యోగి నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో, శుక్రవారం ఉదయం అంబాల పూర్ శివారులోని ట్రాన్స్ ఫార్మర్, ఎస్ఎస్ 2 వద్ద షార్ట్ సర్క్యూట్ అయి ఫీజులు ఫీజుల డబ్బా పూర్తిగా మంటల్లో కాలి బూడిద అయ్యాయని, విద్యుత్ శాఖ సిబ్బందికి తెలిపిన పట్టించుకోకపోవడంతో, తమ వరి పొలాలు నాటు ఆలస్యం అవుతుందని, వేసిన వరి పొలాలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో క్షేత్రస్థాయి విచారణ చేపట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యుత్ శాఖ సిబ్బందిపై శాఖ పరంగా చర్యలు తీసుకొని, ట్రాన్స్ ఫార్మర్ ను మరమ్మతు చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో సమీప రైతులు తదితరులు ఉన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**కబురు న్యూస్, రామగిరి డిసెంబర్ 27**

పెద్దపెల్లి జిల్లా రామగిరి మండల భోజన కార్మికుల మండల మహాసభ నిర్వహించడం జరిగింది ఈ మహాసభ బొల్లపల్లి రజిత గారి అధ్యక్షతన జరిగినది నూతన మండల కమిటీ ఎన్నిక జిల్లా ప్రధాన కార్యదర్శి పూసాల రమేష్ గారు నిర్వహించి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యపై మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 23 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన కార్మికులను వెట్టిచాకిరి చేయిస్తున్నాయని అరకురా మెస్ బిల్లులు పెంచుతూ రెండు కూరలు వండాలని మార్కెట్లో ఏడు రూపాయలు 8 రూపాయలు కోడి గుడ్డు ఉంటే ఐదు రూపాయలు ఇస్తూ పెట్టాలని అధికారులు కార్మికులను వేధిస్తున్నారని మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 18 వేల రూపాయలు ఇస్తూ కోడిగుడ్లను నిత్యవసర వస్తువులను మొత్తం అంగన్వాడికి ఎలాగైతే సరఫరా చేస్తారో సరఫరా చేయని యెడల సంక్రాంతి తర్వాత సమ్మె తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అని తెలిపారు రామగిరి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లపల్లి లక్ష్మణ్ మండల అధ్యక్షురాలు రజిత ప్రధాన కార్యదర్శి వరలక్ష్మి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెకు మా రామగిరి మండలం సిద్ధంగా ఉన్నామని తెలిపారు
అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో బెల్లంకొండ విజయ, కొత్తపల్లి సుజాత, సిద్ధ శైలజ, ముత్తెర వేణి సంజన, సునీత పాల్గొన్నారు.

## మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు.

**కబురు న్యూస్, మెట్ పల్లి, డిసెంబర్ 27.**

మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సంస్కరణల సారథి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి అనారోగ్యంతో మరణించడంతో శుక్రవారం ఆయనకు శాస్త్రీయ చౌరస్తా వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పలువురు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండలాధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్, కౌన్సిలర్ యమ రాజయ్య, కోఆప్షన్ మార్గం గంగాధర్, మాధవరెడ్డి, ఎండి అవేజ్, పెంట ప్రణయ్, పుల్లూరు వెంకటేష్, పూదారి నర్సాగౌడ్, పొట్ట రాజేశ్వర్, షేక్ మహ్మద్, జాకీర్ ,సుంకే ప్రసాద్, షకీల్, వకీల్, మహేందర్, ఆజాద్, దోమకొండ రమేష్, తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడు, పుల్ల రాజా గౌడ్ శంకర్ గౌడ్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా అలివేలి రాజు...

**కబురు న్యూస్, శంకరా పట్నం డిసెంబర్ 27**



అఖిల భారత విద్యార్థి పరిషత్ ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి, కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం, గద్దపాక గ్రామానికి చెందిన అలివే రాజు నియామకమయ్యారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడారు. డిసెంబర్ 23 24 25 తేదీలలో సిద్దిపేట గ్రామంలో ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభలు నిర్వహించడం జరిగిందని, ఈ మహాసభల్లో ఒక సంవత్సరానికి ఏబీవీపీ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని నియామకం సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. రాష్ట్ర కార్యవర్గంలో తనకు, తన సేవలను గుర్తించి ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా రాష్ట్ర అధ్యక్షులు జానారెడ్డి నియామకం చేసినట్లు పేర్కొన్నారు. తన సేవలను గుర్తించి ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గంలో తనకు అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకులకు, తోటి సహచర నాయకులకు, రాజు కృతజ్ఞతలు తెలిపి, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సమస్యపై ఏబీవీపీ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోసం మరింత ముందుకు సాగుతూ పోరాటం చేయుటకు తాను అహర్నిశలు కృషి చేస్తానని, విశ్వవిద్యాలయాల్లో గురుకులాల్లో ఇతర విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేసే తనకు ఏబీవీపీ నాయకులు అండ దండగ నిలవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి రాజు చేశారు. శంకరపట్నం మండల నాయకుల హర్షం గద్దపాక గ్రామానికి చెందిన విద్యార్థి నాయకుడు సీనియర్ ఏబీవీపీ కార్యకర్త, విద్యార్థుల హక్కుల పోరాటయోధుడు, ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి అలివేలు రాజు ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియామకం అయినందుకు రాజుకు శుభాకాంక్షలు తెలిపి శంకరపట్నం మండల బిజెపి నాయకులు యువమోర్చా నాయకులు హర్షం వ్యక్తం చేసి రాజుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్, జిల్లా అధికార ప్రతినిధి అలివేలి సమ్మిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, మండల ప్రధాన కార్యదర్శి దాసారపు నరేందర్, ఉపాధ్యక్షులు కొయ్యడ అశోక్ యాదవ్, నాయకులు శ్రీనివాస్ ,నగేష్, రాజు, జైపాల్, శ్రీకాంత్, తో పాటు తదితరులు ఉన్నారు.

# అడ్రియాల గనికి బంగారు భవిష్యత్తు

**కోల్ ఇండియా టెక్నికల్ అద్వయిజర్ డా: వీరారెడ్డి**

**కబురు న్యూస్, రామగిరి డిసెంబర్ 27.**

దేశంలోని అతి పెద్ద బొగ్గు గనుల సంస్థ కోల్ ఇండియా టెక్నికల్ అద్వయిజర్ డాక్టర్ : బి.వీరారెడ్డి శుక్రవారం అడ్రియాల గనిలో పర్యటించారు. తెలంగాణ ప్రాంతం సూర్యాపేట జిల్లాకు చెందిన డాక్టర్ బి.వీరారెడ్డి సింగరేణిలో సుదీర్ఘకాలం పనిచేసి,కోలిండియా సంస్థ టెక్నికల్ డైరెక్టర్ గా పనిచేసి 31.8.2024న పదవీ విరమణ పొందారు. బొగ్గు గనులలో అపార అనుభవం కలిగిన వీరారెడ్డి సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం గత నెలలో టెక్నికల్ అడ్వైజర్ గా నియమించారు. ఈ క్రమంలో దేశంలోనే అతి పెద్ద గనిగా పేరొందిన అడ్రియాల గని నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించిన వీరారెడ్డి ఈ ప్రాంతానికి పర్యటనకు రావడం జరిగింది. అడ్రియాల గనిలో జీ.ఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియా ఇంజనీర్ కె యాదయ్య, ఎస్ ఓ టు జీఎం గుంజపడుగు రఘుపతి, మేనేజర్ కొడం జనార్ధన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ పీ. రఘురాం,సీనియర్ పీఓ లట్టి రవిచంద్రలు, ఇతర అధికారులు ఈయనకు ఘన స్వాగతం పలికారు.





### గనికి బంగారు భవిష్యత్ : వీరారెడ్డి

దేశంలోనే అతిపెద్ద గనిగా పేరుందిన అడ్రియాల గనికి బంగారు భవిష్యత్తు ఉందని కేంద్ర మంత్రిత్వ శాఖ కోల్ ఇండియా టెక్నికల్ అడ్వైజర్ డాక్టర్ బి. వీరారెడ్డి అన్నారు. దేశంలో ఓపెన్ కాస్ట్ లలో బొగ్గు ఉత్పత్తి తగ్గుతున్న దృష్ట్యా, భూగర్భగనులపై దృష్టి సారించవలసిన ఆవశ్యకత ఉందన్నారు. 600 మీటర్ల లోతు నుండి 800 మీటర్ల లోతులో ఉన్న బొగ్గు తీయాలంటే ఇక అడ్రియాల లాంటి ఎన్నో లాంగ్ వాల్ గనులు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ గనిలో నాలుగు సీమ్ లు, 12 ప్యానల్స్ ఉన్నాయని, సుమారు 555 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతము అత్యధిక లాంగ్ వాల్ టెక్నాలజీ ద్వారా బొగ్గు తొలగిస్తున్నారు అన్నారు ఎన్ని అష్ట కష్టాలు వచ్చినా అధికారులు,సూపర్వైజర్లు, కార్మికులు కలిసి ఈ గనిలో బొగ్గు ఉత్పత్తి సాధించడం వారి పట్టుదలకు నిదర్శనం అన్నారు. భవిష్యత్తులో రోడ్డు హెడర్స్ కంటిన్యూస్ మైనర్స్ వంటి యంత్రాలు ఈ గనిలో ప్రవేశపెడుతున్నారని ఆయన తెలిపారు. ఉద్యోగులకు కష్టాలు తగ్గాలని ఉద్దేశంతో మ్యాన్ వైన్డింగ్ ఏయిర్ షాఫ్ట్ ను నిర్మించబోతున్నారన్నారు. అడ్రియాల గానే అభివృద్ధికి ప్రతి ఉద్యోగి రక్షణతో కూడిన ఉత్పత్తిపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతానికి విచ్చేసిన బి. వీరారెడ్డిని రామగిరి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు పీవీరావు,కాపర్తి వెంకటేష్,జ్యోతుల ప్రవీణ్,చిలుక సురేష్,సూత్రం శ్రీధర్ లు సెంటినరీ కాలనీ సింగరేణి గెస్ట్ హౌస్ లో ఘనంగా శాలువాతో సన్మానించారు.

# పిల్లల మానసిక ఆరోగ్యంపై 'సెల్‌ఫోన్' దెబ్బ.

## – ఆందోళనలో తల్లిదండ్రులు.



**కబురు న్యూస్, మెట్ పల్లి:** అరచేతిలో ఇమిడే విజ్ఞాన సర్వస్వం 'స్మార్ట్ ఫోన్'. బాల్యాన్ని అథఃపాతాళానికి తొక్కుతున్నదీ ఇదే స్మార్ట్ ఫోన్ అని డాక్టర్లు తెలుపుతున్నారు. పదేళ్ల వయసులో స్మార్ట్ ఫోన్ ఎక్కువ ఉపయోగిస్తున్న బాలబాలికలు సగం మంది యుక్తవయసుకు వచ్చేసరికి వివిధ రకాల మానసిక రుగ్మతలబారినపడుతున్నారు. విద్యార్థుల ఏకాగ్రతను, చదువును, సంస్కారాన్ని, వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తోంది. బంగారు భవిష్యత్తును ఛిద్రం చేస్తున్న స్మార్ట్ ఫోన్ల ఉచ్చులో చిక్కుకోవడం సభ్య సమాజాన్ని కలచివేస్తోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలకు డిజిటల్ పరిజ్ఞానం పెరుగుతుందని, ఆన్‌లైన్‌లో నేర్చుకుంటారని స్మార్ట్ ఫోన్లు, ట్యాబ్లెట్‌లను చేతికిస్తే%౫% భవిష్యత్తులో మానసిక సమస్యల బారినపడటం ఖాయమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కరోనా అనంతరం పిల్లల అలవాట్లు, మానసిక ప్రవర్తనల్లో విపరీతమైన మార్పులు సంభవిస్తున్నాయి. పాఠశాలలు దీర్ఘకాలం మూతపడటంతో టివి, ట్యాబ్, ల్యాప్‌టాప్, స్మార్ట్ ఫోన్, సామాజిక మాధ్యమాలు, సినిమాలు, సీరియల్స్, వెబ్ సిరీస్, ఆన్‌లైన్ గేమేషోలు వారికి వినోద సాధనాలు, కాలక్షేప వేదికలుగా మారాయి.

కొంతమంది పిల్లలు వినోదం మాటున అశ్లీల, హింసాత్మక దృశ్యాలు చూడటం ద్వారా దారి తప్పుతున్నారని అంటున్నారు. వీటన్నింటి ప్రభావంతో బాలల్లో దూకుడు, అవాంఛనీయ నిర్ణయాలు, అసంకల్పిత ఆలోచనలు మితిమీరుతున్నాయి. ఒత్తిడి, కుంగుబాటు, ఆందోళన, చికాకు పెరిగిపోతున్నాయి. చిన్న విషయాలకే తీవ్రంగా స్పందిస్తున్నారు. విచక్షణ కోల్పోయి హింసాత్మక సంఘటనలకు పాల్పడుతున్నారు. పిల్లల్లో మానసిక సమస్యలు పెరిగి, నేరస్థులుగా మారుతున్నారని డాక్టర్లు తెలుపుతున్నారు. కన్నతల్లిని హతమార్చడం, యువకుడిని ముగ్గురు పిల్లలు కలిసి చంపడం, ఓ బాలుడి ఆత్మహత్య, మతిస్థిమితం కోల్పోవడం, దొంగతనానికి పాల్పడటం వంటి సంఘటనల వెనుక ప్రధాన సూత్రధారి స్మార్ట్ ఫోన్. బాల్యంలోనే స్మార్ట్ ఫోన్‌ను అందుకున్నవారు, యుక్త వయసుకు వచ్చాక ఆత్మహత్య ఆలోచనలు పెరగడం, ఇతరుల పట్ల దూకుడుగా వ్యవహరించడం, వాస్తవికత నుంచి దూరంగా పలు రకాల భ్రాంతులకు గురికావడం వంటి సంఘటనలు ఏయేటి కాయేడు పెరుగతున్నట్లు అమెరికాకు చెందిన స్వచ్ఛంద సంస్థ సేపియన్ ల్యాబ్స్ నిర్వహించిన సర్వేలో వెల్లడించిందని వైద్య నిపుణులు అంటున్నారు.

మన దేశంతో సహా 40 దేశాల్లో నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయాలు తేటతెల్లమయ్యాయి. ఊహ తెలియని ఆరేళ్ల వయసులోనే బాలికలు స్మార్ట్ ఫోన్‌ను వినియోగించడం ప్రారంభించిన 74% మంది తీవ్రమైన మానసిక ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొంటున్నారు. ఇక పదేళ్ల వయసులో మొదటి స్మార్ట్ ఫోన్ అందుకున్నవారిలో 61% మంది, పదిహేనేళ్లకు వాడటం మొదటిపెట్టినవారిలో 52% మంది మానసిక దుష్ప్రభావాలకు లోనయినట్లు గుర్తించారు. ఇక బాలుర విషయానికొస్తే, ఈ ప్రభావం కాస్త తక్కువగా ఉన్నప్పటికీ, ఆరేళ్ల వయసులో స్మార్ట్ ఫోన్‌ను వాడటం మొదలుపెట్టిన వారిలో సుమారు 42%, 18 ఏళ్లలో ఇది 36% ఉంది. స్మార్ట్‌ఫోన్ విప్లవానికి ముందు పిల్లలు చాలా సమయం కుటుంబంతో, స్నేహితులతో గడిపేవారు. ఇప్పుడీ పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు.సమాజంలో తమ భాగస్వామ్యానికి తగినట్లుగా సాధన లేకపోవడం, తోటివారితో కలవకపోవడంతో ప్రవర్తన తీరు సంక్లిష్టంగా మారుతోంది. డిజిటల్ ఉపకరణాలు, సామాజిక మాధ్యమాలు, సినిమాలు, గేమేషోలు, వెబ్ సిరీస్ తదితరాలకు బానిసలుగా మారుతుండటంతో పిల్లల్లో మానసిక సమస్యలు పెరిగిపోతున్నాయి. వారు నేరస్థులుగా మారడానికి కారణమవుతున్నాయని ఇప్పటికే పలు అధ్యయనాలు వెల్లడించాయి. 13 ఏళ్ల వయస్సు నుంచే పిల్లలు సొంతంగా సెల్ ఫోన్ కొనుక్కుంటున్నారని,17 ఏళ్ల వయసు పిల్లల్లో 30% మేరకు సొంత ఫోన్లు ఉన్నాయని జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎన్‌సిపిసిఆర్) అధ్యయనం తేల్చింది. ఈ వయసు పిల్లల్లో 43% ఇన్‌స్టాగ్రామ్, 37%పైగా ఫేస్‌బుక్ ఖాతాలు కలిగి ఉన్నారని గుర్తించింది. 810 వయసు పిల్లలు సగటున రోజుకు ఎనిమిది గంటలు, కౌమర దశ చిన్నారులు 11 గంటల దాకా ఎలక్ట్రానిక్ తెరలతో గడుపుతున్నట్లు అమెరికన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ తెలిపింది.

టీనేజ్ పిల్లల్లో ఇదివరకు ఏడు నుంచి ఎనిమిది శాతం మధ్య ఉన్న మానసిక సమస్యలు కరోనా అనంతరం 15 శాతానికి పెరిగినట్లు బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్ (నిమ్హాన్స్) పరిశీలనలో తేలింది. ఇందుకు భిన్నంగా పీయర్సన్స్ గ్లోబల్ లెర్నర్స్ సంస్థ చేపట్టిన సర్వే ఉంది. చిన్నారుల మానసిక ఆరోగ్యానికి సామాజిక మాధ్యమాలు, వీడియో గేమ్‌లు దోహదం చేస్తున్నాయని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. వీడియో గేమ్‌లతో మంచి జరుగుతుందని 40% మంది, సామాజిక మాధ్యమాలతో మానసికంగా ఎదుగుతారని 30% మంది తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. ఆన్‌లైన్ విద్యాబోధన పట్ల కూడా 27% మంది తల్లిదండ్రులు సానుకూలత వ్యక్తపరిచారు. పాఠశాలల్లో తమ పిల్లలకు, సిబ్బందికి ఉచితంగా మానసిక ఆరోగ్య సేవలను అందించాలనిప్రపంచవ్యాప్తంగా 92% మంది తల్లిదండ్రులు భావించారు. ప్రాథమిక విద్యా దశలోనే ఆరోగ్యం, మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తే బాగుంటుందని 53% మంది తల్లిదండ్రులుఅనుకుంటున్నారని సర్వే తెలిపింది. తమ పిల్లల మానసిక ఆరోగ్య సంబంధ విషయాల గురించి ఉపాధ్యాయులు తమతో చర్చిస్తుంటారని 26% మంది తెలిపారు. కొత్త కొత్త యంత్రాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆవిష్కరిస్తున్న ఆధునిక సమాజం, అదే స్థాయిలో మనుషులకు సవాల్ విసురుతున్నాయి. సెల్ ఫోన్ చెరలో నేడు పిల్లలు విలువైన సమయాన్ని దుర్వినియోగం చేసుకోవడం బాధ కలిగించే విషయం. అరచేతిలో పాఠ్యపుస్తకంఉండాల్సిందిపోయి సెల్‌ఫోన్ చేరిందని పిల్లల తల్లిదండ్రులు అంటున్నారు.

జనాభాలో ఎనభై శాతం పైగా దీనిని వాడుతున్నారు. తరగతి గదిలో గురువు చెప్పే అంశాలపై శ్రద్ధ పెట్టాల్సిన విద్యార్థులు ఏకాగ్రత కోల్పోయి నిత్యం సెల్ ఫోన్‌పై దృష్టి పెట్టి విలువైన సమయం వృథా చేస్తున్నారనేది పరిశోధకుల అభిప్రాయం. సెల్‌ఫోన్ విద్యార్థులపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతున్నదని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ హెచ్చరించింది. దీనివల్ల దృష్టి మందగించడం, ఆందోళన కలగటం, నిద్రాభంగం, అనైతిక కార్యకలాపాలు తద్వారా ఎన్నో ప్రాణాంతకమైన ఆరోగ్య సమస్యలు వస్తాయని డాక్టర్లు తెలుపుతున్నారు.అంతేకాక 'నోమోఫోబియా' అనే మానసిక వ్యాధికి గురవుతున్నారని వైద్యులు సూచించటం పిల్లల తల్లిదండ్రులు ఆలోచించాల్సిన విషయం. మనిషి జీవితంలో అత్యంత క్రియాశీలక పాత్ర పోషించే 'టీనేజ్' దశ లో పిల్లలకు సరైన మార్గదర్శకత్వం ఉండాలి. శారీరక, మానసిక మార్పులను పసిగట్టాలి. లోపాలు, అసహజమైన పద్ధతుల్లో వారి ప్రవర్తన ఉన్నట్లు గుర్తిస్తే వెంటనే సక్రమ మార్గంలో నడిచేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలి. క్రియాశీలక భవిష్యత్తుకు ఆటంకం కల్పించే సెల్‌ఫోన్ పట్ల జాగ్రత్త లేకపోతే భవిష్యత్తుకు విఘాతం కలిగే అవకాశముంటుందని గుర్తించాలని డాక్టర్లు, మేధావులు అంటున్నారు. పాఠశాలకు కూడా వెళ్ళని ఐదు సంవత్సరాల లోపు పిల్లలు కూడా స్మార్ట్ ఫోన్ వాడడం ఎంతో విశేషాన్ని కనిపిస్తుంది.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి నివాళులు

**– రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్**



**కబురు న్యూస్, రామగుండం డిసెంబర్, 27:** భారతదేశం ఆర్థిక సంక్షోభం ఉన్న పరిస్థితుల్లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి దేశ ఆర్థిక వృద్ధిరేటును పరుగులు పెట్టించిన మహోన్నత వ్యక్తి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ అన్నారు. మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలుపుతూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌరవ ఎమ్మెల్యే మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థిక శాస్త్రవేత్తగా తన జీవితాన్ని ప్రారంభించిన మన్మోహన్ సింగ్ అంచలంచెలుగా ఎదుగుతూ దేశ ప్రధానిగా రెండు పర్యాయాలు పనిచేసి భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపారని అన్నారు. తెలుగు జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ పివి. నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ ని ఆర్థిక మంత్రిగా నియమించి దేశ ఆర్థిక చరిత్రని మలుపు తిప్పే ఎన్నో సంస్కరణాలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఎకనామిక్స్ ప్రొఫెసర్ గా పనిచేస్తూ అంచలంచలుగా ఎదిగి ఆర్బిఐ గవర్నర్ గా విధులు నిర్వర్తించి ఆ తర్వాత కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, అనంతరం 1998 నుండి 2004 మధ్య రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా నుండి 2004 నుండి 2014 వరకు ప్రధానిగా పనిచేసి దేశానికి చేసిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. నిరాడంబరుడిగా సౌమ్యరుడిగా దేశ రాజకీయాలో, ప్రజల హృదయాల్లో మన్మోహన్ సింగ్ చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. చంద్రశేఖర్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో దేశంలోని బంగారు సంపదను ఇతర దేశాలకు తాకట్టు పెట్టారని, ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ బాధ్యతలు చేపట్టాక పీవీ నరసింహారావు సారధ్యంలో తిరిగి వాటిని దేశానికి తీసుకువచ్చి భారతదేశాన్ని ఆర్థికంగా పటిష్టపరిచారన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పేర్కొన్నారు. ఆయన మరణం దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని చెప్పారు. మన్మోహన్ సింగ్ కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని ఆ భగవంతున్ని కోరారు.

దేశానికి ఆయన చేసిన సేవలు కొనియాడారు మన్మోహన్ సింగ్ చిత్తశుద్ధి ప్రజాసేవ పట్ల అంగిత భావం మనందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు ఆయన కుటుంబ సభ్యులకు ఆత్మీయులకు తన సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్ లో వివిధ విభజన అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు సంతాపం తెలిపిన జువ్వాడి కృష్ణారావు

**కబురు న్యూస్, న్యూస్ కోరుట్ల:: డిసెంబర్ 27**



మాజీ ప్రధానమంత్రి ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో జరిగిన సంతాప సభలో మాట్లాడుతూ దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా చేసిన సేవలు తీసుకొచ్చినఆర్థిక సంస్కరణలు ఆర్థిక పటిష్ట భారత్ గా రూపాంతరం చెందడానికి కారకులయ్యారని ఆ తర్వాత ప్రధానమంత్రిగా 10 ఏళ్లపాటు దేశానికి ఎనలేని సేవ చేశారని అన్నారు శ్రీ మన్మోహన్ సింగ్ గారి హయాంలోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని జువ్వాడి కృష్ణారావు అన్నారు ఇంతటి మేధావి మృతి భారతదేశ నికి తీరని లోటని జువ్వాడి కృష్ణారావు అన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కొంతమ్ రాజాంనయీమ్ మ్యాకల నర్సయ్య అన్నం అనిల్ పుప్పాల ప్రభాకర్ ఎంబేరి నాగభూషణం వసీం వసీద్ జిందమ్ లక్ష్మీనారాయణ ఏ ఆర్ అక్బర్ మున్ను షేక్ మొహ్మద్ తెడ్డు విజయ్ ఎడ్ల రమేష్ బోయిని నాగరాజ్ సోగ్రాబి ఎలిశెట్టి భూమరెడ్డి బన్న రాజేష్ జాగిలం భాస్కర్ దండవేని వెంకటేష్ కోట గంగాధర్ ముజబిత్ అయూబ్ యూట్యూబ్ రాజు రియాజ్ నేము రి భూమయ్య చిట్యాల లక్ష్మీనారాయణ రిజ్వాన్ సోహైల్ లింబాద్రి తదితరులు ఉన్నారు.

## పద్మశాలి సంఘ భవనానికి ప్రొసీడింగ్ అందజేత

**కబురు న్యూస్, డిసెంబర్ 27**

మల్లాపూర్ మండల లోని చిట్టాపూర్ గ్రామ పద్మశాలి సంఘ భవన నిర్మాణానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ నిధుల నుండి 4 లక్షల రూపాయలు మంజూరు కాగా అట్టి ప్రొసీడింగ్ కాపీని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఈరోజు పద్మశాలిలకు అందజేశారు నిధులు మంజూరు చేసిన ఎంపీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో గోపిడి శ్రీనివాస్ రెడ్డితో రుద్ర శ్రీనివాస్ సుకిందర్ గౌడ్ యాదగిరి బాబు ప్రశాంత్ సంఘసభ్యులు పాల్గొన్నారు



## ఘనంగా వేంపేటలో ఉచిత కంటి శిక్షణ శిబిరం.

**– లైన్స్ క్లబ్ అధ్యక్షుడు ఇల్లెందుల శ్రీనివాస్.**

**కబురు న్యూస్, ,మెట్ పల్లి, డిసెంబర్ 27..**



మెట్ పల్లి మండలం వేంపేట గ్రామంలో మెట్టుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం వేంపేటలో ఉచిత కంటి శిబిరం ఘనంగా నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్ అన్నారు. సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ మెట్ పల్లి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం రేకుర్తి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ చే కంటి పరీక్షలు చేశారని దాదాపు 300 మంది కంటి వైద్య శిబిరం లో హాజరైనట్లు తెలిపారు.ఇందులో 40 మందికి ఆపరేషన్ అవసరం ఉన్న వారికి లయన్స్ క్లబ్ నుండి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి రేకుర్తి హాస్పిటల్కు పంపించడం జరిగిందని, అక్కడ ఆపరేషన్ చేసి అనంతరం తిరిగి ఇక్కడికి ఉచితంగానే బస్సులో తీసుకు వస్తామని అన్నారు .ప్రతి ఒక్కరూ కంటి వైద్య పరీక్షలు చేయించుకొని లబ్ధి పొందాలని అదేవిధంగా సంవత్సరం ఆరు సార్లు కంటి వైద్య శిబిరం రెండుసార్లు గుండె వైద్య శిబిరం చేస్తామని ఇటీవల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటు చేశామని పట్టణ గ్రామీణ ప్రజలు అత్యధిక మంది సద్వినియోగం చేసుకున్నారని, ప్రభుత్వ పాఠశాలలో ,హాస్టల్లో ఇతర పేదవారికి ఫుట్పాత్ వ్యాపారులకు గొడుగులు లయన్స్ క్లబ్ ద్వారా ఉచితంగా అందిస్తుందని , పట్టణ గ్రామీణ ప్రజలు లయన్స్ క్లబ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్, సెక్రెటరీ గూండా రాకేష్ క్యాషియర్ నాంపల్లి వేణు గోపాల్, జడ్ . సి..గడ్డం శంకర్ రెడ్డి, వెల్మల శ్రీనివాస్ రావు, గాజంగి రాజ మల్లయ్య , ఆల్ రౌండర్ గంగాధర్, అల్లూరి మహేందర్ రెడ్డి, రాఘవుల శేఖర్, ముత్యం రెడ్డి ,లయన్స్ క్లబ్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు.

**కబురు న్యూస్,మెట్ పల్లి, డిసెంబర్ 27.**



మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్థిక సంస్కరణల సారథి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి అనారోగ్యంతో మరణించడంతో శుక్రవారం ఆయనకు శాస్త్రీయ చౌరస్తా వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పలువురు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండలాధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తుమ్మనపల్లి రాంప్రసాద్, కౌన్సిలర్ యమ రాజయ్య, కోఆప్షన్ మార్గం గంగాధర్, మాధవరెడ్డి, ఎండి అవేజ్, పెంట ప్రణయ్, పుల్లూరు వెంకటేష్, పూదారి నర్సాగౌడ్, పొట్ట రాజేశ్వర్, షేక్ మహ్మద్, జాకీర్ ,సుంకే ప్రసాద్, షకీల్, వకీల్, మహేందర్, ఆజాద్, దోమకొండ రమేష్, తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడు, పుల్ల రాజా గౌడ్ శంకర్ గౌడ్ తదితరులు

# నేను పాడతా

కబురు సినిమా డిసెంబర్ 27..



'సంక్రాంతికి వస్తున్నాం' పాటలు ఇప్పటికే మార్మోగుతున్నాయి. రెండు పాటలు విడుదల కాగా, త్వరలోనే మూడో పాటని విడుదల చేయనుంది చిత్రబృందం. సంక్రాంతి నేపథ్యంలో వచ్చే ఈ పాటని కథానాయకుడు వెంకటేశ్ స్వయంగా ఆలపించారు. నేను పాడతా... నేను పాడతా... అంటూ పట్టుబట్టి మరీ ఈ పాటని ఆలపించినట్టు చిత్రబృందం విడుదల చేసిన ప్రత్యేకమైన వీడియో స్పష్టం చేస్తోంది. ఈ పాటని ప్రస్తుతం రామోజీ ఫిల్మ్‌సిటీలో, నృత్య దర్శకుడు భాను నేతృత్వంలో తెరకెక్కిస్తున్నారు. త్వరలోనే పాటని విడుదల చేయనున్నారు. వెంకటేశ్ కథానాయకుడిగా, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. ఐశ్వర్య రాజేశ్, మీనాక్షి చౌదరి కథానాయికలు. శిరీష్ నిర్మిస్తున్నారు. దిల్‌రాజు సమర్పకులు. జనవరి 14న చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమాకి భీమ్స్ సిసిరోలియో స్వరకర్త.

# నవతరం నాయికలదే జోరు

కబురు సినిమా డిసెంబర్ 27..

తెలుగులో ఎప్పుడూ స్టార్ నాయికలదే ఆధిపత్యం. అగ్ర హీరోల సినిమాల్లో అవకాశాల్ని అందుకోవడంలోనూ... నాయికా ప్రధానమైన కథల్లో నటించడంలోనూ ముందుండేది వీళ్లే. బలమైన మార్కెట్... నటనలో అనుభవం కారణంగా కీలకమైన సినిమాలు వీళ్ల చుట్టూనే తిరుగుతుంటాయి. కానీ చిత్రంగా ఈసారి స్టార్ భామల జోరు పెద్దగా కనిపించలేదు. కొన్ని కీలకమైన సినిమాల కోసం బాలీవుడ్ తారలు రావడం... ఇంకొన్ని సినిమాల్ని నవతరం హీరోయిన్లు చేజిక్కించుకుని స్టార్ కథానాయికల ఆధిపత్యానికి గండికొట్టారు. ఈసారి విజయాల్ని అందుకున్న అగ్ర తారల్లో రష్మిక ఒక్కరే కనిపిస్తున్నారు.



# జాక్వెలిన్‌కు ఆర్థిక నేరగాడు భారీ కానుక



కబురు సినిమా డిసెంబర్ 27..

బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్ కు ఆర్థిక నేరగాడు సుఖేశ్ చంద్రశేఖర్ భారీ కానుక ఇచ్చాడు. క్రిస్మస్ కానుకగా ఆమెకు ఎంతో ఇష్టమైన పారిస్‌లో వైన్ యార్డ్‌ను గిఫ్ట్‌గా ఇస్తున్నట్లు తెలిపాడు. ఈమేరకు ఆమెకు క్రిస్మస్ సందేశం పంపించాడు. ఆమెను బేబీ గర్ల్, మై లవ్ అని సంబోధించాడు."బేబీ గర్ల్.. మేరీ క్రిస్మస్ మై లవ్. మనకెంతో ఇష్టమైన పండగ ఇది. కాకపోతే మనిద్దరం కలిసి జరుపులేకపోతున్నాం. ఏది ఏమైనా మన మనసులు ఎంతో చేరువయ్యాయి. నీ చేతులు పట్టుకొని అందమైన నీ కళ్లల్లోకి చూస్తూ క్రిస్మస్ శు భాకాంక్షలు చెప్పాలని ఉంది. దూరంగా ఉన్నప్పటికీ నేను నీ శాంతాక్లాజ్‌ను కాకుండా ఎవరూ ఆపలేరు. ఈ ఏడాది నీకు చాలా ప్రత్యేకమైన బహుమతి ఇవ్వాలనుకుంటున్నా. ఈరోజు నీకు వైన్ బాటిల్ గిఫ్ట్‌గా ఇవ్వడం లేదు. నువ్వు ఎప్పుడూ కలలు కనే కంట్రీ ఆఫ్ లవ్‌గా అభివర్ణించే పారిస్‌లో ఒక వైన్ యార్డ్‌నే కానుకగా ఇస్తున్నా. ఆ తోటలో నీ చేయి పట్టుకొని నడవాలని ఉంది. నేనొక పిచ్చోడినని ఈ ప్రపంచం అనుకోవచ్చు. నీ ప్రేమలో నిజంగానే నేను పిచ్చోడిని అయ్యా. నేను విడుదలయ్యే వరకూ ఎదురుచూస్తూ ఉండు. ఆ తర్వాత ఈ ప్రపంచమే మన జంటను చూస్తుంది" అని ఆయన రాసుకొచ్చాడు.



సుఖేశ్ ఈవిధంగా లేఖలు రాయడం ఇదేమీ తొలిసారి కాదు. ఆయన గతంలోనూ జాక్వెలిన్‌కు ప్రేమ లేఖలు పంపించాడు.సుఖేశ్ ప్రస్తుతం దిల్లీ జైల్లో ఉన్నాడు. సుఖేశ్ 2020 జూన్ నుంచి మే 2021 వరకు మొబైల్ ఫోన్లు, వాయిస్ మాడ్యూలర్లు వినియోగిస్తూ ర్యాన్‌బ్యాక్సీ మాజీ యజమాని శివీందర్ సింగ్ భార్య అధితిసింగ్‌కు ఫోన్లు చేశాడు. లా సెక్రటరీ అనూప్‌కుమార్‌గా పరిచయం చేసుకొన్నాడు. ఆమె భర్తకు బెయిల్ ఇప్పిస్తానని రూ.200 కోట్లకు పైగా వసూలు చేశాడు. ఎన్నాళ్లకూ బెయిల్ రాకపోవడంతో అధితికి అనుమానం వచ్చి పోలీసులను ఆశ్రయించడంతో విషయం బయటపడింది. ఈక్రమంలోనే ఆయన జాక్వెలిన్‌తో క్లోజ్‌గా ఉన్న ఫొటోలు బయటకు వచ్చాయి. ఆమె తన ప్రియురాలిగా చెప్పుకొచ్చాడు. మరోవైపు సుఖేశ్ చంద్రశేఖర్ తన జీవితాన్ని నరకప్రాయం చేశాడని జాక్వెలిన్ ఫెర్నాండెజ్ వాపోయింది. అతడు తన జీవితంతో ఆడుకొని తన కెరీర్‌ను, జీవనోపాధిని నాశనం చేశాడని న్యాయస్థానం ఎదుట వాంగ్మూలం ఇచ్చింది. హోంశాఖలో ఓ ముఖ్య అధికారిగా సుఖేశ్ తనను తాను జాక్వెలిన్‌కు పరిచయం చేసుకొన్నాడు.




# అల్లు అర్జున్‌తో నన్ను పోల్చొద్దు.. ఎందుకంటే : అమితాబ్ బచ్చన్

కబురు సినిమా డిసెంబర్ 27..

'పుష్ప2'తో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు టాలీవుడ్ హీరో అల్లు అర్జున్. తాజాగా ఈ హీరోపై బాలీవుడ్ స్టార్ హీరో అమితాబ్ బచ్చన్ మరోసారి ప్రశంసలు కురిపించారు. బన్నీ గొప్ప ప్రతిభావంతుడని పేర్కొన్నారు. 'కౌన్ బనేగా కరోడ్‌పతి'లో ఓ కంటెస్టెంట్‌తో అల్లు అర్జున్ గురించి బిగ్ బీ మాట్లాడారు. అమితాబ్ బచ్చన్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న షో 'కౌన్ బనేగా కరోడ్‌పతి'. ప్రస్తుతం దీని 16వ సీజన్ ప్రసారమవుతోంది. దీని తాజా ఎపిసోడ్‌కు కోల్‌కతాకు చెందిన ఓ గృహిణి కంటెస్టెంట్‌గా వచ్చారు. ఆమె మాట్లాడుతూ.. తనకు అల్లు అర్జున్, అమితాబ్ అంటే ఎంతో ఇష్టమని చెప్పారు. దీనిపై అమితాబ్ స్పందిస్తూ.. 'అల్లు అర్జున్ తనకు వచ్చిన గుర్తింపులన్నిటికీ పూర్తి అర్హుడు. నేను కూడా అతడికి వీరాభిమానిని. ఇటీవల బన్నీ నటించిన 'పుష్ప: ది రూల్' విడుదలై మంచి విజయం సాధించింది. మీరు ఇంకా ఆ సినిమాను చూడకపోతే వెంటనే చూడండి. అతడు గొప్ప ప్రతిభావంతుడు. అతడితో నన్ను పోల్చొద్దు' అంటూ సరదాగా చెప్పారు. దీనికి ఆ కంటెస్టెంట్ స్పందిస్తూ.. 'కొన్ని సన్నివేశాల్లో మీ ఇద్దరి మేనరిజం ఒకేలా ఉంటుంది. ఈ షో వల్ల మిమ్మల్ని కలిశాను. ఏదోఒకరోజు అల్లు అర్జున్‌ను చూస్తే నా కల నెరవేరుతుంది' అని చెప్పారు.ఇక 'పుష్ప 2' ప్రచారంలో భాగంగా ముంబయిలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో బన్నీ మాట్లాడుతూ.. అమితాబ్ అంటే తనకు ఎంతో ఇష్టమన్నారు. ఆయన ఎన్నో సంవత్సరాల నుంచి ఇండస్ట్రీలో స్టార్‌గా ఉన్నారని.. ఎంతోమంది నటీనటులకు ఆయన స్ఫూర్తి అని చెప్పారు. అమితాబ్ సినిమాలు చూస్తూ పెరిగానన్నారు. ఆయన స్ఫూర్తితోనే తాను ముందుకువెళు _న్నట్లు చెప్పిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన వీడియో షేర్ చేసిన అమితాబ్.. అల్లు అర్జున్ పనితీరుకు తాను అభిమానినని పోస్ట్ పెట్టారు. ఎన్నో మంచి విజయాలు అందుకోవాలని కోరారు. దీనికి బన్నీ రిప్లై పెడుతూ.. 'మీరు మా సూపర్ హీరో. మీనుంచి ఇలాంటి ప్రశంసలు నమ్మలేకపోతున్నా.

# సూపర్‌హిట్ మూవీ.. ఎంతోమంది హీరోలు రిజెక్ట్ చేశారు

కబురు సినిమా డిసెంబర్ 27..



మలయాళ అగ్ర నటుడు మోహన్‌లాల్ నటించిన హిట్ చిత్రాల్లో 'దృశ్యం' ఒకటి. జీతూ జోసెఫ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఇప్పటికే రెండు భాగాల్లో విడుదలై ఘన విజయాన్ని అందుకుంది. త్వరలో 'దృశ్యం 3' ఉండనుందని మోహన్‌లాల్ మరోసారి స్పష్టం చేశారు. 'బరోజ్ 3డీ' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన 'దృశ్యం' గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు."దృశ్యం' తెరకెక్కించడానికి జీతూ జోసెఫ్ ఎంతో శ్రమించారు. కథ రాసిన తర్వాత దాదాపు ఐదేళ్లపాటు ఆయన ఎంతోమంది నటీనటులను కలిశారు. కథ చెప్పారు. వివిధ కారణాల వల్ల వారు దానిని అంగీకరించలేదు. అలాంటి సమయంలో ఆశీర్వాద్ సినిమాస్‌కు చెందిన అంటోనీ పెరుబవూర్ నాకు ఫోన్ చేశారు. జీతూ జోసెఫ్ దగ్గర కథ ఉందని.. వీలుంటే ఒక్కసారి వినమని అడిగారు. అలా, కథ విన్న నేను వెంటనే ఓకే చెప్పేశా. సినిమాలోని ముఖ్య ఉద్దేశాన్ని అర్థం చేసుకుని థియేటర్ నుంచి బయటకు వచ్చాక కూడా అదే ఫీలింగ్‌లో ప్రేక్షకుడు ఉంటే ఆ సినిమా హిట్ అని చెప్పొచ్చు. అలాంటి సినిమానే మాది. హీరోకు తన కుటుంబంపై ఉన్న ప్రేమను ఇందులో చూపించాం. దానిని ప్రేక్షకులు చక్కగా అర్థం చేసుకున్నారు.

జాక్వెలిన్‌కు ఆర్థిక నేరగాడు భారీ కానుక

ఓటీటీ కారణంగా మా చిత్రాన్ని దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులు వీక్షించారు. ఇటీవల నేను గుజరాత్‌లో షూట్ చేస్తుంటే అక్కడి వారు నన్ను గుర్తుపట్టారు. ఆ సినిమా గురించి మాట్లాడారు. ఆ విధంగా మలయాళ చిత్రానికి పాన్ ఇండియా గుర్తింపు తీసుకువచ్చాననిపించింది. 'దృశ్యం 3' స్క్రిప్ట్ సిద్ధమైంది. త్వరలోనే పట్టాలెక్కనుంది. మా సినిమాను ఆధారంగా చేసుకుని వివిధ భాషల్లో రీమేక్స్ వచ్చాయి. అయితే, వాటిని పూర్తి స్థాయిలో నేను వీక్షించలేదు" అని మోహన్‌లాల్ తెలిపారు. ఇదే చిత్రాన్ని తెలుగు (వెంకటేశ్), తమిళం (కమల్ హాసన్), హిందీ (అక్షయ్ కుమార్) భాషల్లో సేమ్ టైటిల్‌తో రీమేక్ చేశారు. ఆయా భాషల్లోనూ ఇది విజయాన్ని అందుకుంది. 'బరోజ్ 3డీ' విషయానికి వస్తే.. మోహన్‌లాల్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమిది. ఎప్పుడో మొదలైన ఈ సినిమా కరోనా కారణంగా ఆటుపోట్లు ఎదుర్కొని ఎట్టకేలకు క్రిస్మస్ సందర్భంగా ప్రేక్షకుల ముందుకొచ్చింది. మిశ్రమ స్పందనలు సొంతం చేసుకుంది.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com